# పల్నాటి తిరుమల తిరునాళ్ళ ఆహ్వానము



పల్నాడు జిల్లా, రాజుపాలెం మండలం,
**దేవరంపాడు** లో
శ్రీమహా విష్ణువు తొలి అవతారమైన
మత్స్య అవతార స్వయంభుగా వెలసిన
శ్రీ స్వామి వారి నాలుగవ శనివారం
(ది. 22-03-2025)
తిరునాళ్ళకు వచ్చే భక్తులకు
స్వాగతం.... సుస్వాగతం....



**గణపతి సురేష్**
ఆలయ కార్య నిర్వహణ అధికారి

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం

**దేవరంపాడు** గ్రామం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా.
ధర్మకర్తల మండలి, అర్చకస్వాములు మరియు ఆలయ సిబ్బంది.

కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక

కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :119 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, శనివారం.22.03.2025 పేజీలు :8, వెల : రూ.4

## తిరుమలలో హిందువులకే ఉద్యోగం.. సీఎం చంద్రబాబు

తిరుమల,పలనాడు జ్యోతి : తిరుమల ఆలయంలో హిందువులు మాత్రమే పనిచేయాలని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టీటీడీ అధికారులను ఆదేశించారు. టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించడానికి ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. తిరుమలలో శ్రీవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకున్న అనంతరం చంద్రబాబు స్థానిక పద్మావతి అతిథి గృహంలో తిరుమలపై సమీక్ష చేపట్టారు. తిరుమల అభివృద్ధిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఇతర అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో చాలా దారుణాలు జరిగాయని, తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని ఎన్నికల వేళ చెప్పానని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక ఆ మేరకు చర్యలు తీసుకున్నానని వివరించారు. అప్పట్లో ఏడు కొండలను ఆనుకుని ముంతాజ్ హోటల్ కు అనుమతి ఇచ్చారని, ఆ హోటల్ కు 20ఎకరాలు కేటాయించారని విమర్శించారు. దీనిపై తాము చర్యలు తీసుకున్నామని, మరో 35.32 ఎకరాల్లో వివిధ సంస్థలకు భూ కేటాయింపులను కూడా రద్దు చేశామని తెలిపారు. ఏడు కొండలను ఆనుకుని వాణిజ్యపరమైన అంశాలకు అనుమతించేది లేదని ఉద్ఘాటించారు. వ్యక్తిగత ప్రయోజనాలకు చోటులేదని స్పష్టంగా చెప్పామని అన్నారు. వెంకటేశ్వరస్వామి ఆస్తులన్నీ కాపడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ ఏడుకొండలు ఆయనకే స్వంతం..

తిరుమలకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారని, అన్నదానానికి చాలామంది విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. భక్తులకు అన్నప్రసాదాలు స్వయంగా వడ్డిస్తే కలిగే తృప్తి వెలకట్టలేనిదన్నారు. ప్రతిఒక్కరూ సమాజ హితం కోసం పనిచేయాలని సూచించారు. ఏడు కొండలు వెంకటేశ్వరస్వామి సొంతమని స్పష్టం చేశారు.



ఏడుకొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగరాదన్నారు.

రాష్ట్ర రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు..

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఆయా రాష్ట్రాల సీఎంలు కూడా ముందుకొస్తే త్వరితగతిన ఆలయ నిర్మాణాలు చేపడతామని చెప్పారు. అంతేకాకుండా, ప్రపంచ వ్యాప్తంగా హిందువులు ఎక్కువగా ఉన్నచోట ఆలయాలు నిర్మిస్తామన్నారు. శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం ప్రత్యేకంగా ఆలయ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు తెలిపారు. ఇక అన్నదానం, ప్రాణదానం తరహాలోనే మాధవ సేవ పేరుతో కొత్త కార్యక్రమం చేపడుతున్నామని వెల్లడించారు.

## ‘ఇదేం చెత్తకుండీ కాదు- న్యాయ వ్యవస్థ మీద నమ్మకం సన్నగిల్లుతోంది!’

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : పెద్దమొత్తంలో డబ్బు కట్టలు దొరికిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయటాన్ని అక్కడి బార్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇది ‘చెత్తకుండీ’ కాదని పేర్కొంది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసినట్లు సమాచారం అందగానే ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది అనిల్ తివారీ పేరుతో ఓ తీర్మానం చేశారు.

న్యాయ వ్యవస్థ మీద నమ్మకం సన్నగిల్లుతోంది!

ఢిల్లీ హైకోర్ట్? న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్? వర్మ నివాసంలో లెక్కల్లో చూపని రూ. 15 కోట్లు బయటపడినట్లు అలహాబాద్? హైకోర్ట్ బార్ అసోసియేషన్? తీర్మానంలో పేర్కొన్నారు. న్యాయమూర్తుల కొరత సహా తాము అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ తివారీ చెప్పారు. ఫలితంగా కొత్త కేసులను విచారణ చేయలేకపోవటం వల్ల ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకం సన్నగిల్లుతోందన్నారు. అంత మాత్రాన అలహాబాద్ హైకోర్టు చెత్తకుండీ కాదన్నారు. తాము అవినీతిని అంగీకరించబోమని అనిల్ తివారీ స్పష్టం చేశారు.

బదిలీ చేస్తే సమస్య తీరిపోతుందా?

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో లెక్కలు చూపని నగదు బయటపడటం చాలా పెద్ద విషయమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. కేవలం న్యాయమూర్తిని బదిలీ చేయడంతో ఈ సమస్య సమసిపోదని స్పష్టంచేసింది. జస్టిస్ వర్మ ఇంట్లో దొరికిన నగదు ఎవరిదో తేల్చి, ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలని కాంగ్రెస్ సూచించింది.

ఈ అంశంపై కేంద్రంపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్– ఈడీ, సీబీఐ కంటే అగ్నిమాపక దళం మెరుగ్గా పనిచేసిందని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. మరోవైపు కాంగ్రెస్ వ్యాఖ్యలపై స్పందించిన బీజేపీ న్యాయస్థానాల వ్యవహారాల్లో పార్టీలు జోక్యం చేసుకోకూడదని తెలిపింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా చర్యలు తీసుకున్నారని బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర



గుర్తుచేశారు.

ఇదీ జరిగింది!

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ బంగ్లాలో 14వ తేదీన అగ్నిప్రమాదం జరగింది. దీనితో మంటలు ఆర్పేందుకు వెళ్లిన సిబ్బందికి అనుకోకుండా అక్కడ భారీ ఎత్తున డబ్బు కనిపించింది. దీనిపై పై అధికారులకు సమాచారం ఇవ్వగా, అదంతా లెక్కల్లోకి రాని డబ్బు అని తెలిసింది. దీంతో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని కొలీజియం స్పందించి ఆయన్ను మరో హైకోర్టుకు బదిలీ చేసింది. ఈ ఘటన న్యాయవర్గాల్లో సంచలనం సృష్టించింది.

## మీ ఇంటికి వచ్చి మీ అతిథ్యం స్వీకరించాలని ఉంది చెల్లెమ్మ: చిరంజీవి

యూకే, పలనాడు జ్యోతి : టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్ పర్యటనలో ఉన్నారు. ఆయనను అక్కడి అభిమానులు ఘనంగా సన్మానించగా, యూకే పార్లమెంటు కూడా ప్రత్యేకంగా గౌరవించింది. బ్రిడ్జ్ ఇండియా అనే సంస్థ చిరంజీవిని లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్ తో సత్కరించింది. సినీ రంగంలో చిరంజీవి అందించిన గొప్ప సేవలకు, అతని మానవతా దృక్పథానికి గౌరవ సూచకంగా ఈ అవార్డును అందజేశారు. చిరంజీవికి జరిగిన ఈ ఘనసన్మాన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు చిరంజీవికి అభిమానులు ఉన్నందున, ఈ అవార్డు వేడుక విశేషంగా నిలిచింది. చిరంజీవి ఈ సందర్భంగా అభిమానులతో కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

అభిమానులతో చిరు ముచ్చట్లు

యూకే పర్యటనలో భాగంగా చిరంజీవి లండన్‌లోని అభిమానులను కలుసుకుని, వారితో ముచ్చటించారు. అభిమానులు చిరు కోసం ప్రత్యేకంగా వేడుకను ఏర్పాటు చేయగా, ఆయన హృదయపూర్వకంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన అభిమానులపై తనకు ఉన్న ప్రేమను వ్యక్తం చేస్తూ మీ ఇంటికి వచ్చి మీ అతిథ్యం స్వీకరించాలని ఉంది అంటూ భావోద్వేగంగా మాట్లాడారు. మీ అందరూ నా తమ్ముళ్లు, చెల్లెళ్లు. నేను చేసే ప్రతి మంచి పనికి మీరు నాకు అండగా ఉన్నారు. మీరు సాధించే ప్రతి విజయం నాకు గర్వకారణం. ఒకప్పుడు నా సినిమాలను చూసి ఆనందించినవారే నేడు అంతర్జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత పొందుతున్నారు. మీ ఇళ్లకు వచ్చి మిమ్మల్ని కలవాలని, మీ చేతి వంట తినాలని ఉంది. అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా వస్తాను. అని చిరంజీవి అన్నారు. చిరంజీవి మాటలు అక్కడి అభిమానులకు గుండెలను హత్తుకునేలా మారాయి. మెగాస్టార్ అభిమానులకు ఎంతో దగ్గరగా ఉంటారు. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తన అభిమానులను ఎప్పుడూ మర్చిపోరు. ఈ సమావేశంలో అదే మరోసారి రుజువైంది.

మోదీ ప్రశంసలు

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కొత్త మంత్రివర్గ ప్రమాణ స్వీకారంపై చిరంజీవి స్పందించారు. ముఖ్యంగా తన తమ్ముడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రమాణ



స్వీకారం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన మాటలను చిరు అభిమానులతో పంచుకున్నారు. పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారానికి ముందు ప్రధాని మోదీ నన్ను ఫోన్‌లో సంప్రదించారు. పవన్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నేను ఆయన్ని ఇంటికి పిలిచి ఆశీర్వదించానని చూసి మోదీ గారు చాలా భావోద్వేగానికి గురయ్యారు. అన్నదమ్ములు ఎలా ఉండాలో చిరంజీవి చూపించారని మోదీ అన్నారు. నా తమ్ముడు పవన్ తన ప్రజాసేవను మరింత విస్తృతంగా కొనసాగించాలని కోరుకుంటున్నాను. అని చిరంజీవి వివరించారు. యూకే పర్యటన చిరంజీవి జీవితంలో మరో అద్భుత ఘట్టంగా నిలిచింది. బ్రిడ్జ్ ఇండియా సంస్థ నుంచి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకోవడం, అభిమానులతో మమేకమవడం, అలాగే ప్రధాని మోదీ నుంచి ప్రశంసలు అందుకోవడం %–% ఇవన్నీ మెగాస్టార్‌కు గుర్తుండిపోయే అనుభూతులను అందించాయి. ఇదే చిరంజీవి ప్రత్యేకత! సినీ రంగంలో, రాజకీయాల్లో, సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకుంటూ, తన అభిమానులకు ఎప్పుడూ దగ్గరగా ఉంటూ, వారికి ప్రేరణగా నిలుస్తూ ముందుకు సాగుతుంటారు.

## జగన్‌కు ఊహించని షాక్... హైకోర్టులో హరిరామజోగయ్య పిటీషన్

హైదరాబాద్, పలనాడు జ్యోతి : ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణ పురోగతిపై శుక్రవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సుమోటోగా ప్రత్యేక ధర్మాసనం విచారిస్తుంది. హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రయోప్రయోజన వ్యాజ్యాన్ని కలిపి హైకోర్టు విచారించింది. ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను వేగంగా విచారించాలని మాజీ ఎంపీ, రాజకీయ విశ్లేషకుడు చేగొండి హరి రామజోగయ్య పిటీషన్ దాఖలు చేశారు. రాష్ట్రంలోని వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులున్నాయని కోర్టుకు ఏఏజీ తెలిపింది. ఈ విచారణలో పురోగతిపై కౌంటర్



దాఖలు చేయడానికి ఏఏజీ సమయం కోరింది. వేగంగా విచారణ చేపట్టాలని ఇదే హైకోర్టు ఆదేశాలిచ్చిందని హరిరామజోగయ్య తరపు న్యాయవాది తెలిపారు. మార్చి 31వ తేదీ వరకు ఉన్న అన్ని కేసుల విచారణ పురోగతిని సమర్పించాలని ఏఏజీకి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులపై నాలుగు వారాల పాటు ప్రత్యేక ధర్మాసనం సమయం ఇచ్చింది.

## తక్కువ వడ్డీకి రుణాలివ్వండి - నాబార్డ్ ను కోరిన ముఖ్యమంత్రి

హైదరాబాద్, పలనాడు జ్యోతి : రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పథకాలకు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద తగిన విధంగా సహకరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జాతీయ వ్యవసాయ , గ్రామీణాభివృద్ధి బ్యాంకు - నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ వీ ని కోరారు. తక్కువ వడ్డీకి రుణాలను అందజేయాలని కోరారు. నేడు నాబార్డ్ ప్రతినిధుల బృందం రేవంత్ తో సమావేశమైంది.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణలో సహకార సొసైటీలను బలోపేతం చేయడంతో పాటు కొత్తగా మరిన్ని సహకార సొసైటీలను ఏర్పాటు చేయాలని కోరారు. మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని, స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేయడం ద్వారా రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యాన్ని



పెంచడానికి సహకరించాలని కోరారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను కూడా నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. అలాగే కొత్త గ్రామ పంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాబార్డు అమలు చేస్తున్న పథకాల కింద ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నిధులు మార్చ్ 31 లోగా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులకు సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువ ఉపయోగించుకోవాలని చెప్పారు. కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నాబార్డు చైర్మన్ ముఖ్యమంత్రితో ప్రస్తావించారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమెరికా విద్యాశాఖ మూసివేతకు ట్రంప్ ఆమోదం

అమెరికా,పలనాడు జ్యోతి : అమెరికా విద్యాశాఖ మూసివేతకు ట్రంప్ ఆమోదం అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలనం సృష్టించారు.తన ప్రత్యేక పాలనా శైలికి కట్టుబడి, దేశంలోని విద్యావ్యవస్థను సంస్కరించేందుకు సంచలన నిర్ణయం తీసుకున్నారు.ఆయన విద్యాశాఖను పూర్తిగా మూసివేసే ప్రక్రియను ప్రారంభించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులపై సంతకం చేశారు. వైట్‌హౌస్‌లో విద్యార్థులతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ట్రంప్ ఈ ప్రకటన చేశారు. విద్యాశాఖ ద్వారా ఎటువంటి ప్రత్యేక ప్రయోజనం లేదని, దాని అధికారాలను ఆయా రాష్ట్రాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. అయితే కొన్ని కీలక విద్యా పథకాలు, ఫీజు రాయితీలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు.ఈ నిర్ణయంపై విపక్ష డెమోక్రాట్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు.విద్యాశాఖను మూసివేయడాన్ని అత్యంత హానికరమైన చర్యగా అభివర్ణించారు. ఇది విద్యావ్యవస్థపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయని వారు ఆందోళన వ్యక్తం



చేస్తున్నారు.విద్యాశాఖ మూసివేతకు సంబంధించి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మాన్ తెలిపారు.విద్యా కార్యక్రమాల్లో అంతరాయం కలగకుండా చూస్తామని ఆమె స్పష్టం చేశారు. ట్రంప్ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా పునర్నిర్మించాలనే లక్ష్యంతో పని చేస్తోందని పేర్కొన్నారు. ట్రంప్ బాధ్యతలు స్వీకరించే నాటికి విద్యాశాఖలో సుమారు 4,100 మంది ఉద్యోగులు ఉన్నారు.అయితే ఈ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత 600 మంది స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారు. మిగిలిన ఉద్యోగుల సంఖ్యను తగ్గించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.అవసరానికి మించి ఉన్న ఉద్యోగులపై వేటు వేయడమే లక్ష్యంగా ఉందని మెక్‌మాన్ వెల్లడించారు.ట్రంప్ నిర్ణయంపై ప్రముఖ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ తనదైన శైలిలో స్పందించారు. విద్యాశాఖను ట్రంప్ ‘సమాధి’ చేసినట్లుగా భావించేలా ఓ ఫొటోను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు.ఇది విపరీతంగా వైరల్ అవుతోంది. ట్రంప్ నిర్ణయం విద్యావ్యవస్థపై కలిగించే ప్రభావాన్ని సమగ్రంగా అంచనా వేయాల్సిన అవసరం ఉంది. విద్యా వ్యవస్థను పూర్తిగా రాష్ట్రాల ఆధీనంలోకి ఇచ్చే ట్రంప్ వ్యూహం ఎంతవరకు విజయవంతమవుతుందో చూడాలి.మరికొంతమంది ఈ నిర్ణయాన్ని విద్యా సంస్కరణల దిశగా ముందడుగుగా చూస్తున్నారు.

## రెండేళ్ల తర్వాత భారత ఆర్థిక వ్యవస్థకు గుడ్ న్యూస్..పెరిగిన రూపాయి విలువ

ముంబై, పలనాడు జ్యోతి : భారత ఆర్థిక వ్యవస్థకు గుడ్ న్యూస్ వచ్చిందని చెప్పవచ్చు. ఎందుకంటే గత రెండు సంవత్సరాల తర్వాత అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి తాజాగా బలపడింది. 2025 మార్చి నెలలో బ్లూమ్‌బెర్గ్ డేటా ప్రకారం, రూపాయి 86.37 వద్ద ముగిసిన తర్వాత,39 పైసల పెరుగుదలతో 85.98 వద్ద ముగిసింది. వరుసగా ఎనిమిది రోజులపాటు రూపాయి లాభపడుతూ,ఈ వారంఉత్తమ స్థాయి లాభాలను నమోదు చేయడం విశేషం. జనవరి 2023 తర్వాత రూపాయి ఈవారపు లాభాల్లో అత్యుత్తమంగా నమోదైంది.డాలర్ ఇండెక్స్ పతనం నేపథ్యంలో మార్చిలో ఇప్పటివరకు రూపాయి 1.78 శాతం పెరిగింది. అయితే, ఈ ఆర్థిక సంవత్సరం పరంగా చూస్తే మాత్రం, రూపాయి విలువ 2.8 శాతం తగ్గింది.

# వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం – తెలంగాణ హైకోర్టులో సునీత పిటిషన్

హైదరాబాద్, పలనాడు జ్యోతి : మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో వివేకా కుమార్తె సునీత పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో ఆమె సీబీఐని ప్రతివాదిగా చేర్చారు. సీబీఐ కోర్టులో తన తండ్రి హత్య కేసును రోజువారీగా విచారించేలా ఆదేశించాలని పిటిషన్‌లో ఆమె కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టింది.

ఆరు నెలల్లోగా ముగించేలా : ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణలో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే దాదాపు నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతున్నా పురోగతి మాత్రం ఏమీ లేదని సునీత తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టులో విచారణ సందర్భంగా సునీత తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. 2019 మార్చి 14న అర్ధరాత్రి వివేక హత్య చోటుచేసుకుందన్నారు. అనంతరం సీబీఐ అధికారులు విచారణ చేపట్టి ఇప్పటికే రెండు ఛార్జిషీట్‌లు దాఖలు చేశారన్నారు. ఇంకా సీబీఐ కోర్టులోనే విచారణ కొనసాగుతోందన్నారు. దీన్ని ఆరు నెలల్లోగా ముగించేలా సీబీఐ కోర్టును ఆదేశించాలని హైకోర్టును కోరారు.

లక్షల సంఖ్యలో పేజీలు : సీబీఐ అధికారులు ఇప్పటికే కొన్ని పత్రాలకు సంబంధించి హార్డ్ డిస్క్‌లో ప్రతివాదుల తరఫు న్యాయవాదులకు ఇచ్చారనీ సునీత తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే హార్డ్‌డిస్క్‌లో ఉన్న కాపీలు ఓపెన్ కావడంలేదు గనుక నేరుగా ప్రింటింగ్ ప్రతులు కావాలని వారు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, లక్షల సంఖ్యలో పేజీలు ఉండటంతో ప్రింటింగ్‌కాపీలు ఇవ్వడం కుదరటం లేదన్నారు. కావున హార్డ్ డిస్క్‌లను ఓపెన్ చేయాలని సీబీఐ



అధికారులు చెబుతుండటంతో దాదాపు 15 నెలలుగా విచారణ ముందుకు సాగడంలేదని సునీత తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

వారందరినీ ప్రతివాదులుగా : అయితే, సునీత ప్రధానంగా సీబీఐ అధికారులతో పాటు తన తండ్రి హత్య కేసులో నిందితులుగా ఉన్నవారందరినీ ప్రతివాదులుగా చేర్చారు. ఈ అంశంపై విచారణ జరిపిన ప్రత్యేక ధర్మాసనం సీబీఐతో పాటు ఈ కేసులో నిందితులందరికీ వ్యక్తిగతంగా నోటీసులు ఇచ్చేందుకు సునీత న్యాయవాదికి అనుమతి ఇచ్చింది. ఈ కేసు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు, లోకేష్, కుటుంబ సభ్యులు

తిరుమల,పలనాడు జ్యోతి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , లోకేష్ ,కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనార్థం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ గుండా ఆలయంలోకి వెళ్ళారు. చంద్రబాబు నుదుటున నామం.. సంప్రదాయ వస్త్ర ధారణతో శ్రీవారి దర్శనానికి వచ్చారు. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రతా సిబ్బంది ఆలయ పరిసర ప్రాంతాల్లోని అన్ని గేట్లను మూసి వేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోకీ భక్తులను ఎవర్ని అనుమతించలేదు. రెండు రోజులపాటు చంద్రబాబు తిరుమలలో పర్యటించనున్నారు.

దేవాన్ష్ పుట్టినరోజు..

సీఎం చంద్రబాబు మనుమడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం చంద్రబాబు కుటుంబంతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబసభ్యలతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రసాదాల పంపిణీకి ఒకరోజు అయ్యే ఖర్చును దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా టీటీడీ అన్నదాన ట్రస్ట్‌కు చంద్రబాబు విరాళంగా అందజేశారు. అనంతరం టీటీడీ ఉన్నతాధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులతో తిరుమల క్షేత్ర అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తారు. కాగా తిరుమలకు చేరుకున్న సీఎం చంద్రబాబుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా టీటీడీ అన్నదాన ట్రస్ట్‌కు చెక్కు ఇచ్చారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు సీఎం



హోదాలో రెండోసారి తిరుమల పర్యటనకు వచ్చారు. తిరుమల నుంచే ప్రక్షాళన చేపడతానని చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తిరుమలలో జరిగిన మార్పులు, భక్తులకు అందతున్న సేవలపై అధికారులతో సీఎం చర్చించనున్నారు. లడ్డూ ప్రసాదాల నాణ్యత, అన్నప్రసాద కేంద్రాల్లో ప్రసాదాల వితరణ, క్యూకాంప్లెక్స్‌లో భక్తులకు అందుతున్న సేవలపై ఆరా తీయనున్నట్లు సమాచారం. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ గురువారమే తిరుమలకు వచ్చారు.

# సెలబ్రిటీలకు బిగుసుకుంటున్న ఉచ్చు ఆత్మహత్యలపై పోలీసులు ఆరా

హైదరాబాద్, పలనాడు జ్యోతి : తెలంగాణలో సెలబ్రిటిలకు బెట్టింగ్ యాప్ కేసు ఉచ్చు బిగుసుకుంటుంది. ఇప్పటికే 36 మంది పై కేసులు నమోదయ్యాయి. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో పదకొండు మందిపై, మియాపూర్ స్టేషన్‌లో 25 మందిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులను రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, అనన్య నాగిళ్ళలతో పాటు మరో 20 మంది పై విచారణ కొనసాగుతోంది.

సెలబ్రిటీల ప్రచారం వల్లే

సెలబ్రిటీల ప్రచారం వల్ల బెట్టింగ్ యాప్‌ల ప్రభావం పెరిగిందని పోలీసులు గుర్తించారు. ముఖ్యంగా, ఆర్థికంగా నష్టపోయిన అనేక మంది యువకులు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ యాప్‌ల వలన భారీగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారని తేలింది. గత ఏడాది కాలంలో ఈ బెట్టింగ్ యాప్‌ల కారణంగా తెలంగాణ వ్యాప్తంగా 15 మంది ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు ఇప్పటివరకు 15 కేసులను నమోదు చేసి, బాధితుల వివరాలను సేకరిస్తున్నారు. బాధితుల కుటుంబసభ్యులను ప్రశ్నించి, అసలు ఈ యాప్‌లు ఎలా పనిచేస్తున్నాయి, వీటి వల్ల మోసపోయిన వారి వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై క్లారిటీ లేదు

సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ.. బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదన్నారు. 2017 గెమింగ్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో ఆన్లైన్ గెమింగ్ బ్యాన్ అయిందని, మొత్తం 108 ఇల్లీగల్ యూఆర్ఎల్ లను బ్లాక్ చేశామన్నారు. చైనీస్ యూఆర్ఎల్‌లను



ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ యూఆర్ఎల్ లను పంపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైన సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. వేరు వేరు ప్రాంతలనుంచి ఫేక్ జీపీఎస్ ద్వారా జియో ఫెన్సింగ్ యాక్సెస్ జరుగుతుందని, స్కిల్ గేమింగ్ అని చెప్పే మాటలు అబద్దమని ఎస్పీ ప్రసాద్ అన్నారు. ఆన్లైన్ గెమింగ్ ద్వారా నష్టపోయిన ఒక్క గేమింగ్ కంపెనీ లేదని, గేమింగ్ కంపెనీ ఏర్పాటు చేసిన సాఫ్ట్ వేర్ వారు పన్నిన పన్నాగం మాత్రమే అని ఆయన వ్యాఖ్యానించారు. స్కిల్ గేమ్స్, ఆన్లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. స్కిల్ గేమ్ నాన్ స్కిల్ గేమ్స్ తో సంబంధం లేదు.. ప్రతి ఆన్లైన్ గేమ్ వలన నష్టాలు ఉన్నాయని, స్కిల్ గేమ్స్, నాన్ స్కిల్ గేమ్స్ పైన లీగల్ అభిప్రాయాలు తీసుకుని ముందుకు వెళ్తామన్నారు. భారత చట్టాల ప్రకారం ఇన్ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# 'వీళ్లెంత – ఉంటే ఏంటి? పోతే ఏంటి?' – నేతలపై వైఎస్సార్సీపీ అధిష్ఠానం తీరు!

అమరావతి, పలనాడు జ్యోతి : 'అసలు వీళ్లెంత, పార్టీలో ఉంటే ఎంత – పోతే ఎంత' అన్నట్లుగా నాయకుల పట్ల మా పార్టీ పెద్దల ఆలోచన ఉంటోందని అసెంబ్లీ ఆవరణలో గురువారం వైఎస్సార్సీపీకి చెందిన కొందరు ఎమ్మెల్సీలు ప్రైవేటుగా చర్చించుకున్నారు. మొదటి నుంచీ ఇదే పద్ధతి కొనసాగుతోందని పార్టీలో ఇబ్బందికి గురై, అవమానాలు భరించలేక ఎవరైనా రాజీనామాకు సిద్ధపడితే కనీసం వారిని పిలిచి మాట్లాడే పరిస్థితి కూడా పార్టీలో లేదని మాట్లాడుకున్నారు. ఇప్పుడు మర్రి రాజశేఖర్ రాజీనామా చేసినా ఆయన ఇబ్బంది గురించి అడిగినవారే లేరని అనుకున్నారు. రాజీనామా చేస్తున్న, చేసినవారితో అధిష్ఠాన పెద్దలు మాట్లాడరని, కనీసం ఆ రాజీనామా చేసిన వారికి పార్టీలో ఎవరితో సాన్నిహిత్యం ఉందో చూసి వారితో కూడా మాట్లాడించే ప్రయత్నమూ చేయరని మండిపడ్డారు. సాధారణంగా మన ఇంట్లో ఒకరు ఇబ్బంది పడుతుంటే ఏమైందని తెలుసుకుంటాం, పరిష్కరించుకుంటాం అలాంటిది రాష్ట్రాన్ని పాలిద్దాం అనుకునే పార్టీలో నాయకులకు ఇబ్బందులు ఎదురైనప్పుడు వారితో మాట్లాడేందుకు కూడా పార్టీ పెద్దలు స్పందించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

విడదల రజిని స్థాయి ఎంత: మర్రి రాజశేఖర్ విషయంలోనే చూస్తే ఆయన గత కొన్నేళ్ల నుంచి పార్టీలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఆయనను ఎవరూ పట్టించుకోలేదని చర్చించుకున్నారు. విడదల రజిని కోసం మర్రి రాజశేఖర్‌ను పక్కనపెట్టేసి అవమానించడమేంటని, ఆయన ముందు రాజకీయంగా విడదల రజిని స్థాయి ఎంతని అనుకున్నారు. కనీసం సమాచారం ఇవ్వకుండానే రాజశేఖర్?ను తీసేసి రజినిని చిలకలూరి పేట పార్టీ సమన్వయకర్తగా నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు పార్టీకి రాజీనామాలు చేసిన వారు కూడా ఇలాగే అవమానపడే వెళ్లిపోయారంటూ వారు వ్యాఖ్యానించడం గమనార్హం.

ఆమోదించాలి: ఇప్పటికే రాజీనామా చేసిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి తమ రాజీనామాలను



ఆమోదించాలంటూ ఇటీవల మండలి సమావేశాల్లో ఆందోళనకు దిగారు. మండలి ఛైర్మన్ మోషేనురాజును ఆయన కార్యాలయంలో కలిసి తమ రాజీనామా సంగతి తేల్చాలని కోరారు. తమ రాజీనామాలను ఆమోదించాలంటూ వారు ముగ్గురూ మండలిలోనూ నినాదాలు చేశారు.

సమయం కోసం: వీరు రాజీనామా చేసి సుమారు ఆరేడు నెలలైంది. వారితోపాటే రాజీనామా చేసిన పోతుల సునీత ఆ తర్వాత మండలికి కూడా రావడం లేదు. ఇప్పటికే రాజీనామాలకు సిద్ధమై సమయం కోసం వేచి చూస్తున్న కొందరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు ఇప్పుడు మర్రి రాజశేఖర్ రాజీనామాతో వారి సన్నాహకాలను మొదలు పెట్టారు. మర్రి రాజీనామా పత్రాన్ని మండలి ఛైర్మన్‌కు సమర్పిస్తున్న సమయంలో అక్కడే లాబీల్లో పలువురు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు అటూఇటూ తిరగాడారు.

# సీఎం చంద్రబాబు మరో సంచలన నిర్ణయం...

తిరుపతి, పలనాడు జ్యోతి : తిరుపతిలోని అలిపిరి వద్ద ఏర్పాటు చేయనున్న ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుమతి రద్దు చేశారు. ఈ నిర్ణయంపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముంతాజ్ హోటల్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ అనేక హిందూ సంస్థల ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. హిందువుల మనోభావాలను అర్థం చేసుకున్న సీఎ చంద్రబాబు ఈరోజు అలిపిరి వద్ద ఉన్న 35 ఎకరాల స్థలాన్ని టీటీడీకే కేటాయిస్తు నిర్ణయం తీసుకున్నారు. అలిపిరి వద్ద చంద్రబాబుకు హిందూ సంస్థల ప్రతినిధులు పాదాభివందనం కార్యక్రమం చేపట్టారు. కొబ్బరికాయలు



కొట్టి హిందూ సంఘాల ప్రతినిధులు మొక్కులు తీర్చుకున్నారు. నడిచి వెళుతున్న భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. చంద్రబాబు తన మనవడి పుట్టినరోజు సందర్భంగా తిరుమలకు వచ్చారు. తిరుమలపర్యటన సందర్భంగాఈ జీవో రద్దు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కూడా హిందూ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు కూల్ న్యూస్

విశాఖపట్నం, పలనాడు జ్యోతి : వేసవి కాలం ఇంకా ప్రారంభం కాలేదు. అప్పుడు ఎండలు దంచి కొడుతోన్నాయి. అలాంటి వేళ.. ఏపీ ప్రజలకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం కూల్ న్యూస్ చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో తేలకపాటి వర్షాలు కురుస్తాయని శుక్రవారం వెల్లడించింది. రేపు అంటే.. శనివారం ఈ వర్షాలు కురుస్తాయని వివరించింది. అయితే కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. మూడు రోజుల అనంతరం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని పేర్కొంది. ఇప్పడే ఎండలు మండిపోతున్నాయి. వర్షాలు పడిన తర్వాత ఎండల మరింత తీవ్రం అవుతాయనే ఓ విధమైన ఆందోళన ఏపీ ప్రజల్లో వ్యక్తమవుతోంది. మరోవైపు ఒడిశా మధ్య ప్రాంతాల నుంచి దక్షిణ విదర్భ వరకు దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఏర్పడిన ద్రోణి బలహీన పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా



రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో వాతావరణం మారనుంది. ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఇక దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. అలాగే రాయలసీమలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని తుఫాన్ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. ఇంకోవైపు తెలంగాణలో సైతం వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. మార్చి 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాని సూచించింది. ఇక వర్షాల కారణంగా.. వేడి తీవ్రతే కాదు.. వడగాలులు సైతం తగ్గుతాయి. దీంతో రెండు రోజుల పాటు ప్రజలకు వడగాలుల నుంచి ఉపశమనం పొందనున్నారు.

# మంత్రి ఫరూఖ్ కు సతీవియోగం : చంద్రబాబు, పవన్ సంతాపం

హైదరాబాద్, పలనాడు జ్యోతి : ఏపీ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ కు భార్యావియోగం కలిగింది. ఆయన భార్య షహనాజ్ హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ అర్ధాంగి షహనాజ్ మరణించారని తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని సీఎం చంద్రబాబు తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని, ఈ కష్ట సమయంలో గుండె నిబ్బరంతో ఉండాలని మంత్రి ఫరూఖ్ ను కోరుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ అర్ధాంగి షహనాజ్ కన్నుమూశారని తెలిసి చింతించానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. జీవిత భాగస్వామి దూరమైన బాధను తట్టుకునే మనోధైర్యాన్ని ఫరూఖ్ గారికి ఇవ్వాలని దేవుడ్ని కోరుకుంటున్నానని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



తెలియజేస్తున్నానని పవన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ గారి అర్ధాంగి షహనాజ్ గారు పవిత్ర రంజాన్ మాసంలో ఇంతిఖాల్ అయ్యారని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఆమెకు జన్నత్ లో ఉన్నతమైన స్థానం ప్రసాదించాలని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని అల్లాను ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఫరూఖ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు.

# శ్రీవారి భక్తులకు స్వయంగా ప్రసాదాలు వడ్డించిన చంద్రబాబు..!!



తిరుమల, పలనాడు జ్యోతి : ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీవారి సేవలో పాల్గొన్నారు. మనవడు దేవాన్ష్ జన్మదినం కావటంతో కుటుంబ సభ్యులతో శ్రీవారిని దర్శించుకున్నారు. చంద్రబాబు నుదుటున నామం.. సంప్రదాయ వస్త్ర ధారణతో శ్రీవారి దర్శనానికి వచ్చారు. స్వామివారి దర్శనార్థం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ గుండా ఆలయంలోకి వెళ్ళారు. దేవాన్ష్పుట్టినరోజు సందర్భంగా టీటీడీ అన్నదాన ట్రస్ట్‌కు విరాళం అందించారు. అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబసభ్యలతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ పాలక మండలి సభ్యులు చంద్రబాబుకు ప్రసాదాలు అందచేసారు. సీఎం చంద్రబాబు మనుమడు దేవాన్ష్పుట్టినరోజు సందర్భంగా కుటుంబంతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అన్నదాన కేంద్రంలో ప్రసాదాల పంపిణీకి ఒకరోజు అయ్యే ఖర్చును దేవాన్ష్పుట్టినరోజు సందర్భంగా టీటీడీ అన్నదాన ట్రస్ట్‌కు చంద్రబాబు విరాళంగా అందజేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా టీటీడీ అన్నదాన ట్రస్ట్‌కు చెక్కు ఇచ్చారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు సీఎం హోదాలో రెండోసారి తిరుమల పర్యటనకు వచ్చారు. తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబసభ్యలతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అధికారులతో కలిసి తిరుమలలో సేవల పైన సమీక్ష చేయనున్నారు. భక్తులకు అందతున్న సేవలపై అధికారులతో సీఎం చర్చించనున్నారు. లడ్డూ ప్రసాదాల నాణ్యత, అన్నప్రసాద కేంద్రాల్లో ప్రసాదాల వితరణ, క్యూకాంప్లెక్స్‌లో భక్తులకు అందుతున్న సేవలపై ఆరా తీయనున్నట్లు సమాచారం. దేవాన్ష్ తో సహా కుటుంబ సభ్యులు అన్నదానం కేంద్రంలో భక్తులు వడ్డన చేసారు. కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు అక్కడే ప్రసాదం స్వీకరించారు. శ్రీవారి దర్శనం తరువాత ఆలయ ప్రాంగణంలో చంద్రబాబు, కుటుంబ సభ్యులు ఆలయ పాలక మండలి సభ్యులు... అర్చకులు చంద్రబాబు కుటుంబానికి శ్రీవారి ప్రసాదాలు అందించారు.

# ప్రజల కోసం కోసం ఆధార్ క్యాంపులు నిర్వహించబడును ఎంపీడీవో



విడవలూరు (పలనాడు జ్యోతి) మార్చి 21 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలోని సచివాలయం నందు ఆధార్ సెంటర్ ను (22-03-2025)ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అధికారి పి నగేష్ కుమారి గురువారం ప్రకటన తెలిపారు కావున సంబంధిత గ్రామపంచాయతీలోని ప్రజలందరూ సదరు క్యాంపును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విడవలూరు ఎంపీడీవో పి నగేష్ కుమారి కోరడమైనది

# బోధి పాఠశాల లో యూకేజీ కాన్వొకేషన్ వేడుకలు




పలనాడు జ్యోతి పిడుగురాళ్ల పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో శుక్రవారం యూకేజీ కాన్వొకేషన్ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు ప్రైమరీ విద్యలో అడుగుపెడుతున్న ఈ ముఖ్యమైన ఘట్టాన్ని పురస్కరించుకుని, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ వేడుకలు కొనసాగాయి. యూకేజీ విద్యార్థులు అందంగా అలంకరించుకున్న పుస్తకపు క్యాప్‌లు, గౌన్లు ధరించి స్టేజ్ పై నడిచి తమ సర్టిఫికెట్‌లను చైర్మన్ చేతుల మీదుగా అందుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని హర్షధ్వానాలతో అభినందించారు. చిన్నారులకు బోధి పాఠశాల చైర్మన్ సునీత రెడ్డి అభినందనలు తెలియజేశారు. బాల విద్య అందించే ప్రాముఖ్యతను వివరిస్తూ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అద్భుత ప్రదర్శనలు కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. ఈ కాన్వొకేషన్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుంది అని అన్నారు. అదే విధంగా కొంత మంది తల్లిదండ్రులు మాట్లాడుతూ, యూకేజీ కాన్వొకేషన్ అనేది చిన్నారుల విద్యా ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయి అన్నారు. దీన్ని జరుపుకోవడం వల్ల పిల్లల్లో కూడా ఆత్మ స్థైర్యం పెరుగుతుంది అని, ఇలాంటి అవకాశం పల్నాడు జిల్లాలో మొట్టమొదటి సారి మాకు దక్కడం, అలానే మేనేజిమెంట్ ఈ ఆవకాశం ఇచ్చినందుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతి సందర్శించండి ధ్యాన గురువు స్వామి దీ పాంకర్ కోరిన జాస్తి



అమరావతి పలనాడు జ్యోతి భారత ఆధ్యాత్మిక ధ్యాన గురువు స్వామి దీపాంకర్ మహారాజ్ ని ఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్ లో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి అమరావతి ని సందర్శించాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు విజ్ఞప్తి చేసారు అమరావతి ప్రక్కన భగవాన్ వేదవ్యాస ధర్మక్షేత్రం అమరావతిని సందర్శించాలని అమరావతి విశిష్టతను తెలియజేశారు

## సఖినేటిపల్లి లంక మాధవాయపాలెం రేవు పాట ఖరారు...




సఖినేటిపల్లి పలనాడు జ్యోతి, మార్చ్ 21: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి లంక మాధవాయిపాలెం ఫెర్రీ 2025-2026 సంవత్సరం నకు 2025 ఏప్రిల్,1 నుండి 2026 మార్చ్, 31 టోల్స్ వసూలు చేసుకునే హక్కులు పొందుటకు టెండర్ కం బహిరంగ వేలమును మధ్యాహ్నం 2 గంటలకు నరసాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించినారు. ఈ బహిరంగ వేలము నందు రూ 4,18,18,959/- రూ.లతో హెచ్చు పాటదారు అయిన శ్రీ విఘ్నేశ్వర వారి కోపరేటివ్ బోట్స్ సొసైటీ, టేకిశెట్టిపాలెం వారి పేరున వేలం ఖరారు అయినది. ఈ టెండర్ కం బహిరంగ వేలం పాటలో సఖినేటిపల్లి మండల పరిషత్ అధ్యక్షులు వీరా మల్లికార్జున రావు, జెడ్పిటిసి దొండపాటి అన్నపూర్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. సూర్యనారాయణ, డివిజినల్ గ్రామ పంచాయితీ అధికారి పి. బొజ్జిరాజు వేలంపాటలో పాల్గొన్నారని ఒక ప్రకటనలో తెలియజేసారు.

# వట్టిప్రోలు కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం అన్నదానం




పలనాడు జ్యోతి - పొన్నూరు: మధిర ఆదరణ ఆశ్రమంలో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పొన్నూరు మండలం దండమూడి గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి భర్త మోహన్ రావు నాగమణి వరి కుట్టి పావని తిరుమల శెట్టి ప్రసన్న సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కోటేశ్వరమ్మ పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

# దొడ్లేరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ నక్క నాగయ్య (62 )సంవత్సరాలు మృతి.

### మృతుని కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం : టిడిపి పార్టీ నాయకులు మొగల్ జాన్.




క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 21. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామానికి చెందిన నక్క నాగయ్య (62) సంవత్సరాలు ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ టిడిపి పార్టీ నాయకులు మొగల్ జాన్ స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు ఫోన్ ద్వారా సమాచారం తెలియపరచటం జరిగింది. పెదకూరపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మృతి చెందిన కుటుంబ సభ్యులను ఫోను ద్వారా పరామర్శించడం జరిగిందని స్థానిక టిడిపి పార్టీ నాయకులు మొగల్ జాన్ తెలిపారు. అలాగే మృతి చెందిన నక్క నాగయ్య ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగిందని టిడిపి పార్టీ నాయకులు మొగల్ జాన్ తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకి మట్టి ఖర్చులు నిమిత్తం ఐదు వేల రూపాయలు వారికి ఆర్థిక సాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు తోట పూర్ణ, శివ నాగేశ్వరావు, మస్తాన్ వలి ,దాచేపల్లి సైదా తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ - జడ్పీహెచ్ పూర్వ విద్యార్థులు 88/89 బ్యాచ్



పలనాడు జ్యోతి - పొన్నూరు: టెన్త్ క్లాస్ పరీక్షలు రాసి వస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పి బాగా చదివి ఎగ్జామ్స్ రాయాలని జడ్పీహెచ్ పూర్వ విద్యార్థులు టెన్త్ క్లాస్ 88 /89 బ్యాచ్ సహకారంతో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ టీం సభ్యులు ఎగ్జామ్స్ రాసి వచ్చిన స్టూడెంట్స్ కు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 88 /89 బ్యాచ్ ఎస్ ఆర్ ప్రసాదం తిరుమల శెట్టి సంజీవరావు రఘు రాం నేరెళ్ల రవికుమార్ కే సత్యం పద్మారావు చిరంజీవి భాష మరియు మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ చిలకపాటి సింహాద్రి ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్ పందిటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం బాబు మంత్రి లోకేష్ కలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం



సత్యవేడు పలనాడు జ్యోతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మనవడు నారా దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకొని సీఎం శుక్రవారం కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు పయనంలో భాగంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. అప్పటికే విమానాశ్రయంలో వేచి ఉన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలుసుకొని అభివాదం చేస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు.

# పిడుగురాళ్ల అగ్నిమాపక అధికారిగా పనిచేస్తున్న కుమారు.శ్రీనివాసరావుకు ఉత్తమ సేవా పతకం అవార్డు ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది



పలనాడు జ్యోతి పిడుగురాళ్ల పిడుగు రాళ్ళ అగ్నిమాపక కేంద్రములో అగ్నిమాపక అధికారిగా పనిచేస్తున్న కుమారు.శ్రీనివాసరావుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉగాది పురస్కారం - 2025 అయిన ఉత్తమ సేవా పతకం అవార్డు ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతం లో కూడా 2018 లో రాష్ట్రప్రభుత్వం సేవా పతకం అవార్డు ఆయన అందుకున్నారు. ఇవేకాకుండ ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టర్ల ద్వారా మూడుసార్లు, అవార్డులు అందుకున్నారు 2024 లో పల్నాడు జిల్లా కలెక్టర్ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వివిధ రకాల భారీ అగ్ని ప్రమాదాల లో పాల్గొన్నందుకు మరియు అనేక రకాల రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొని ప్రజలను రక్షించినందుకు 8 సార్లు క్యాష్ అవార్డులు అందుకున్నారు. పోయిన సంవత్సరం ఒకరిని ఈ సంవత్సరం 9 మందిని కోటప్పకొండ దగ్గర కెనాల్ లో కొట్టుకు పోతున్న వారిని కాపాడటం జరిగిందని అలగానే గతంలో ముప్పాళ్ళ కాలువలో పడి పోయిన వ్యక్తిని రక్షించట మైనది. గత 38 సంవత్సరాలుగా అగ్ని మాపక శాఖలో సేవలందిస్తున్న కారణం గా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవ అవార్డు ప్రకటించి నందులకు జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్ శ్రీధర్ జిల్లా అగ్నిమాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

# చెత్త నుంచి సంపద తయారీ పై అవగాహన






అల్లవరం పలనాడు జ్యోతి మార్చి 21 :జిల్లా పంచాయతీ అధికారి అదేశాలను అనుసరించి అల్లవరం మండలం కొమరగిరి పట్నం లోకల్ ట్రైనింగ్ సెంటర్ ఎస్ డబ్ల్యు పిసి షెడ్ వద్ద అల్లవరం, అమలాపురం, మామిడికుదురు, మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, మరియు క్లాప్ మిత్రా లకు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పనితీరు, తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట,నాడెపు తొట్టెలలో సెమీ కంపోస్ట్ తయారి విధానం, వెర్మీ తొట్టె లలో వెర్మీ కంపోస్ట్ తయారీ విధానం పై డివిజనల్ పంచాయతీ అధికారి పి. బొజ్జిరాజు

ఆధ్వర్యంలో అల్లవరం విస్తరణ అధికారి యు. నాగేంద్ర, ఎఫ్ టి సి మధు మహేష్ శిక్షణ ఇచ్చారు,ఈ శిక్షణ లో గ్రామ సర్పచ్,మామిడి కుదురు,అమలాపురం మండలాల విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# దేవాదాయ భూములను కబ్జా చేసిన చెట్టినాడు సిమెంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి - శివసేన.




క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 21. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం పెద్దగార్లపాడు గ్రామం పరిధిలో ఉన్న చెట్టినాడు సిమ్మెంట్ పరిశ్రమ యాజమాన్యం 7 ఎకరాలు దేవాదాయ భూములను కబ్జా చేసి, నిర్మాణాలు చేసిన చెట్టినాడు సిమెంట్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహా రావు ప్రభుత్వాన్నీ డిమాండ్ చేసారు. పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు లోని విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ ప్రాంతంలో భారీగా భూమి అక్రమాలకు పాల్పడిన చెట్టినాడ్ యాజమాన్యం పై విచారణ జరిపించి దేవాదాయ భూములను దేవాదాయశాఖకు తిరిగి అప్పచెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. పెద్దగార్లపాడు, తకెళ్లపాడు రెండు గ్రామాల పరిధిలో దేవాదాయ, ఇరిగేషన్ భూములను కబ్జా చేసి కాలువలను పూడ్చి కర్మాగార నిర్మాణం చేపట్టిన చెట్టినాడు సిమెంట్స్ లైసన్సుని రద్దుపరిచి , దేవాదాయ భూమికి చెందిన సుమారు 7 ఎకరాల భూమిని వైసీపీ నాయకుల పేర్లతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని ఆయన కోరారు. పత్రిక సమావేశంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ వానరసేన అధ్యక్షకుడు దేరంగుల శ్రీను, డి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

# సింగరాయకొండ మండల వైసీపీ పార్టీకి అధ్యక్ష పదవిని భర్తీ చేసేది ఎప్పుడు.



సింగరాయకొండ. (పలనాడు జ్యోతి) మార్చి 21. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి సింగరాయకొండ మండలం ఒకటి అయితే ఇక్కడ పార్టీ కార్యకర్తలకు గ్రామాల నాయకులకు పెద్ద సమస్యగా మారింది కారణం ఏమిటంటే సింగరాయకొండ మండల పరిధిలోని రెండు మేజర్ పంచాయతీలు ఎనిమిది మైనర్ ఉన్నాయి ఈ మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మండల పార్టీ నాయకుడు లేకపోవడంతో కార్యకర్తలకు నాయకులకు ఏ నోట పట్టిన ఈ సమస్య విషయంపై చర్చించుకుంటున్నారు పార్టీకి కార్యకర్తల అండదండలు పుష్కలంగా ఉన్నప్పటికీ మండల నాయకత్వ పార్టీ పగ్గాలు సే జిక్కించుకునే వ్యక్తి కోసం నియోజకవర్గ నాయకత్వం అన్వేషిస్తుంది పరిశీలిస్తున్నారు సమర్థవంతమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన నూతనముగా మండల నాయకత్వ బాధ్యతలు అప్పజెప్పేందుకు నియోజకవర్గస్థాయి సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ జల్లెడబడుతున్నాడు పార్టీకి కార్యకర్తలకు నాయకులకు సమర్థవంతమైన నాయకుడిని అన్ని వర్గాల నాయకులను కార్యకర్తలను ప్రజలను కలుపుకొని ముందుకు సాగే ప్రజాప్రతినిధి ఒకరు మండల వైసీపీ పార్టీ బాధ్యతలు అప్పజెప్పేందుకు డాక్టర్ ఆదిమూలపు సురేష్ కార్యకర్తలు నాయకులు అభిప్రాయ సేకరణ చేస్తున్నారు ప్రస్తుతం సింగరాయకొండ మండల వైసీపీ పార్టీకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లేకపోవడంతో కార్యకర్తలకు నాయకులకు పెద్ద సమస్యగా మారింది కొండపి నియోజకవర్గానికి ఆయపొట్టు లాంటి సింగరాయకొండ మండలానికి వైసీపీ పార్టీ తరఫున మండల పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉండటంతో కార్యకర్తలు గగ్గోలు పెడుతున్నారు ఏది ఏమైనప్పటికీ ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నూతనంగా వైసిపి పార్టీ మండల అధ్యక్ష పదవి భర్తీని అతి త్వరలో ఈ మండలానికి సమర్థవంతమైన నాయకున్ని నియమించి పార్టీ కార్యకర్తలకు నాయకులకు పార్టీకి వెన్నుదన్నుగా నిలిచేటువంటి సమర్థవంతమైన నాయకుడికి మండల నాయకత్వ బాధ్యతలు నూతనముగా అప్పజెప్పే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పిఎసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ వెంటనే స్పందించి సింగరాయకొండ మండల వైసీపీ పార్టీ కి మండల పార్టీ బాధ్యతలు నూతనముగా నియమించాలని పార్టీ క్యాడర్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ ని విన్నపించుకుంటున్నారు

# శుభ్రమైన గ్రామ సచివాలయ భవనం

పెనుమంట్ర :పలనాడు జ్యోతి: అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నెగ్గిపూడి అని ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తకు మంచి స్పందన వచ్చింది. శుక్రవారం ఉదయం గ్రామ పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శి గుత్తికొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది సచివాలయ భవనం పరిసరాలతో పాటు, భవనం లోపల, పైఅంతస్తులోని గదులన్నీ శుభ్రం చేశారు. భవనం లోపల ఎవరూ ప్రవేశించకుండా తాత్కాలికంగా మెస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు కార్యదర్శి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రూ.35 లక్షల అంచనాతో నిర్మాణం ప్రారంభమై, రూ.26 లక్షల మేర పనులు జరిగాయి. అనంతరం ప్రభుత్వం మారడం వల్ల పనులు ఆగిపోయాయని, మరో 10 లక్షల అదనపు వర్క్ అంచనాతో గ్రాంట్స్ రాగానే, కాంట్రాక్టర్ పనులు చేస్తారని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల గురించి, పోలీసు చర్యలు కోరుతూ ప్రజాశక్తి పత్రిక వెలుగులోకి తీసుకురావడం పట్ల మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ ప్రతినిధులు కర్రి మురళీ శ్రీనివాస రెడ్డి, సాకా రాజు, నక్కా నరేష్, పరిసరాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆశలకు కనీసవేతనం 26000 వేలు ఇవ్వాలి. సిఐటియు




పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ :మార్చి 21: ఆశా వర్కర్స్ అండ్ ఫెసిలిటేటర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంఘం పిలుపుమేరకు శుక్రవారం సిద్ధాంతం పిహెచ్సి వద్ద ఆశా వర్కర్లు ఆందోళన నిర్వహించి మెడికల్ ఆఫీసర్ సుప్రియ కు వినతిపత్రంసమర్పించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల లీడర్ కంకిపాటి లక్ష్మికుమారిమాట్లాడుతూ ఈరోజు ఆశా కార్యక్రమం దేశంలో ప్రారంభమై 20 ఏళ్లు పూర్తవుతుందని అన్నారు. కఠినమైన కరోనా రోజుల్లో అలుపెరుగని సేవలు అందించిన ఆశల కష్టాన్ని ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించిందని అన్నారు. దేశంలో పాలకవర్గాలు ఆశాల ఆరోగ్య సేవలు గుర్తించిక్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ 26000 ఇవ్వాలని, పెన్షన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆశల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు ఎస్ వెంకటేశ్వరరావు, ఆశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సునీతా విలియమ్స్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు : శిఖా శాంసన్.



క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 21. తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకొని భూమి మీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన హెూమగామి సునీత విలియమ్స్ కు క్రోసూరు మండల ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ శుక్రవారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అంతరిక్ష పరిశోధనా రంగంలో విశేష సేవలు అందించిన సునీత విలియమ్స్ ధైర్య సాహసాలు, అంతరిక్ష ప్రయోగాల్లో వారు చూపించిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనలో మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనమని శిఖా శాంసన్ అన్నారు. సునీత విలియమ్స్ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తారని సైన్స్, స్పేస్ టెక్నాలజీ అభివృద్ధికి ఇది స్ఫూర్తిదాయకమన్నారు. సునీత విలియమ్స్ సాధించిన ఘనత ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులకు , హ్యూమ గాములకు, యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. అంతరిక్షంలో పలు సవాళ్లు ఎదుర్కొని విజయవంతంగా భూమికి చేరటం ప్రేరణాత్మకమని వీరి ప్రయాణం భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం తెలియజేశారు .ఇది నిజమైన సాహస యాత్ర అని, అంతరిక్షంలో ఎన్నో ఒడిదుడుకులను, శారీరకంగా, మానసికంగా ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా సమర్థంగా ఎదుర్కొని భూమికి తిరిగి చేరటం గొప్ప ఘనత అన్నారు.

# పక్కా గృహాలు నిర్మించాలి అని కోరుతూ మేఘలా దేవికి వినతి పత్రం సమర్పిస్తున్న యానాదులు.



కొయ్యలగూడెం/మార్చి 21, (పలనాడు జ్యోతి ప్రతినిధి) తమకు ప్రత్యేకంగా నివేశ స్థలాలను ఇప్పించి పక్కా గృహాలను ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరుతూ కొయ్యలగూడెం యానాదుల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ మహిళా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలా దేవికి ఆమె నివాసంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మేఘలా దేవి మాట్లాడుతూ సమస్యను పోలవరం శాసనసభ్యులు బాలరాజు మరియు ఏలూరు ఎంపీ మహేష్ యాదవుల దృష్టిలో పెట్టి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న మూడు సెంట్లు నివేశ స్థలంలో వారి పేర్లు ఉండేలాగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని రాష్ట్రానికి దశా దిశా మార్చగలిగిన ఏకైక రథసారధి చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు బడుగు బలహీన వర్గాలను గుర్తించి ఆదుకునేది ఒక్క తెలుగుదేశం పార్టీ అని ఆమె అన్నారు రానున్న రోజుల్లో నివేశ స్థలాలను మంజూరు చేపించి పక్కా గృహాలను కట్టించే బాధ్యత తాను తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

కర్నూలు :పలనాడు జ్యోతి: తక్షణమే ఉపాధి పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేసి పనుల వద్ద సౌకర్యాలు కల్పించాలి పనిముట్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఓర్వకల్లు మండల కేంద్రంలో ఉపాధి కూలీల భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించి వినూత్న నిరసన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న కెవిపిఎస్ మండల నాయకులు రామకృష్ణ శివకుమార్ ఉపాధి కూలీలు కలిసి ఉపాధి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని బిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ 10 వారాలుగా ఉపాధి బిల్లులు రాక ఉపాధి కూలీలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. అప్పులు ఉపాధి నిధులను విడుదల చేయించుకోవడంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విఫలం చెందారని వారు ఆరోపించారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా :పెనుమంట్ర: మార్చి 21: పెనుమంట్ర మండలం నెగ్గిపూడి, నిడదవోలు ప్రధాన రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ లారీ ఢీ కొనగా ఒక మహిళ మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎస్సై స్వామి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మార్టేరు నుండి పెనుగొండ రోడ్డు నెగ్గుపూడిలో గల ఇంటికి భోజనం కోసం ద్విచక్ర వాహనం పై ఉపాధ్యాయురాలు సుజాత వెళ్తుండగా అదే మార్గంలో వెళ్తున్న లారీ సదరు టీచర్ వాహనాన్ని వెనుక నుండి ఢీ కొని వెళ్లడంతో లారీ వెనుక చక్రం కింద ఆమె తల నలిగి పోయిందని పెనుమంట్ర ఎస్.ఐ. కే. స్వామి తెలిపారు. మృత దేహాన్ని తణుకు ప్రభుత్వ ఆసుపత్రి కి పంపి, దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# అక్రమ దారులకు అండగా అధికారులు.



కొల్లిపర పలనాడు జ్యోతి: కొల్లిపర మండలం దావులూరు గ్రామపంచాయతీ పరిధిలోని దావులూరు అడ్డరోడ్డు వద్ద నూతనంగా నిర్మించిన షాపు సుమారుగా 10 నుండి 15 అడుగులు ఆక్రమించి సుమారుగా 30 వేల రూపాయలు అద్దెలు వసూలు చేస్తున్న అధికారులు చూసి చూడనట్టు ఉండటం, షాపు నిర్మించడానికి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా, షాపుకు వచ్చు వాహనదారులకు పార్కింగ్ స్థలం చూపించకుండా ప్రధాన రహదారిపై అడ్డంగా వాహనాలు నిలుపుతూ, దర్జాగా షాపులు నిర్మించి లాభర్జన చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు వారి నుండి ఏం ఆశిస్తూ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా, కనీసం నోటీసులు కూడా జారీ చేయలేకపోతున్నారు. ఈ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్న వాటికి ఆయా గ్రామ పంచాయతీల నుండి అనుమతులు తీసుకోవలసి ఉన్నది. అంతకు ముందు ఆక్రమించుకున్న వాటిపై కాకపోయినా నూతనంగా ఆక్రమించుకొని నిర్మిస్తున్న వాటిని అధికారులు అడ్డుకోలేకపోతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి యొక్క వివరణ ఆ షాపు వారు మా వద్ద నుండి ఎటువంటి అనుమతులు పొంది ఉండలేదని తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం.

## సీసీ రోడ్డు పనులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు శంకుస్థాపనలు



శేరిలింగంపల్లి (మార్చ్ 21)పల్నాడు జ్యోతి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శుక్రవారం తార నగర్, బాపు నగర్, నెహ్రూ నగర్, గోపి నగర్, మారుతి నగర్, సీఎంసీ రెసిడెన్షియల్ ఎన్క్లేవ్, సెంట్రల్ పార్క్ ఫేస్ -1 కాలనీలలో రూ. 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు,కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బ్లాక్, అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, కావూరి హిల్స్ కాలనీలలో రూ. 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్,అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. కాలనీలు, బస్తీలను చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గౌరవ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, యాదాగౌడ్, రాంచందర్, రాజు, ఆంజనేయులు, గోవింద్ చారీ, గోపాల్ యాదవ్, నారాయణ, బసవయ్య, వార్డ్ మెంబర్ కవిత గోపాలకృష్ణ, వార్డ్ మెంబర్ రాము, లక్ష్మణ్, సత్యనారాయణ, సుబ్బరెడ్డి, అరుణాచలం, రాజ్ కుమార్, సుధాకర్, పవన్, పద్మారావు, సుధాకర్ రెడ్డి, రవీందర్, రమణయ్య, చారీ, నర్సింహ రెడ్డి, శ్రీనివాస్, అశోక్, నటరాజ్, నర్సింహా, కుటుంబరావు, అలీం, పవన్, దస్తగిర్, తుకారామ్, శశాంక్, ఎజాజ్, నాని, గఫర్, దానయ్య, శ్రీశైలం, సాయి, వెంకటేష్, రియాజ్, రజాక్, ఖాజా, ఎలియాస్, రవి, అబ్దుల్, మహిళా నాయకురాళ్లు తదితర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లలకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి సీఐటీయూ

డోన్ :పలనాడు జ్యోతి: పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లన్నీ ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని, ఇతర సౌకర్యాలు లను కల్పించాలని, దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని సిఐటీ యూ మండల డిప్యూటీ కార్యదర్శి పద్మశాలి శ్రీనివాసరావు అన్నారు. వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం స్కీం ఏర్పడి 20 సంవత్సరంలు అయినప్పటికీ కనీస వేతనాలు చెల్లించడం లేదని, విధి నిర్వహణలో ప్రమాద శాత్తు అనారోగ్యంతో చాలా మంది ఆశ వర్కర్లు అర్థాంతరంగా చనిపోతున్నారని, ప్రభుత్వం ఆశా వర్కర్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లని ఆశాలుగా మార్పు చేయాలని దేశమంతా ఒకే రకమైన పని పరిస్థితులు ఉండాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలిని ,పెన్షన్ ఇవ్వాలని గత 7 సంవత్సరాలు కాలంలో కేంద్రంలోని బిజెపి ఆశ వర్కర్లకి కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచిందని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యల్ని పరిష్కరించాలని పై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్ జలదుర్గం మెడికల్ ఆఫీసర్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మధు ఆశ వర్కర్లు కృష్ణవేణి, పుల్లమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు






తెనాలి( పల్నాడు జ్యోతి ) మార్చి 21, తెనాలి మండలం ఎంపీడీవో ఆఫీసు మీటింగ్ హాల్లో, ఖరీఫ్ పి ఎం డి ఎస్, వార్షిక ప్రణాళిక మరియు మండల స్థాయి సమన్వయ సమావేశ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి మండల ఎం ఏ ఓ అధికారి ప్రేమ్ కుమార్, మండల సమైక్య ఏ పి ఎం జయ శ్రీ, వ్యవసాయ శాఖ వి ఏ ఏ లు మరియు సమైక్య, వి ఓ ఏ - వి ఓ - ఓబి లు హాజరవడం జరిగినది. ఎం ఏ ఓ మాట్లాడుతూ ప్రతి రైతు ఈ సంవత్సరం ఖరీఫ్ లో పి ఎం డి ఎస్, అంటే 30 రకాల నవధాన్యాల సాగు చేసుకోవాలని దాని వలన భూమి బాగా సారవంతంగా అవుతుందని చెప్పారు. మండల సమైక్య ఏ పి ఎం మాట్లాడుతూ, బ్లా ప్రో ఉన్న ప్రతి సభ్యులు ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని చెప్పడం జరిగినది. ప్రతి మహిళ కిచెన్ గార్డెన్ వేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది డి యర్ డి ఏ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. ఎన్ ఎఫ్ ఏ సుమ, ఎం టి శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జీలు ఐ సి ఆ ర్పి లు, రైతులు పాల్గొనడం జరిగింది. విత్తన గుళికలు కూడా తయారుచేసి రైతులకు చూపించడం జరిగినది.

# చొప్పర రత్నకుమారి పార్థివ దేహానికి నివాళులర్పించిన డాక్టర్ మాదాసి వెంకయ్య.





సింగరాయకొండ. (పలనాడు జ్యోతి) మార్చి 21. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మరియు వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు (వెంకన్న) సతీమణి చొప్పర రత్నకుమారి (అంగనవాడి టీచర్) కొద్దిరోజుల క్రితం నుంచి ఆమె అనారోగ్యంతో బాధపడుతూ ఉంది మండల పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో వీరు నివాసం ఉంటున్నారు మెరుగైన వైద్యం కోసం ఒంగోలు పట్టణంలోని ఒక హాస్పిటల్లో చికిత్స చేయించారు అనుకోకుండా ఒక్కసారిగా రత్న కుమారికి ఆరోగ్యం సహకరించలేదు ఆమె భర్త చొప్పర వెంకన్న తన సతీమణి రత్న కుమారుని బ్రతికించుకునేందుకు తనకు చేతనైనంతవరకు మెరుగైన వైద్యం చేయించినాడు కొద్ది రోజులు ఆమె మృత్యువుతో పోరాడింది కానీ ఫలించలేదు ఆమె మరణ వార్త విన్న ఒక్కసారిగా ఆమె భర్త చెప్పర వెంకటేశ్వర్లు (వెంకన్న) ను ఓదార్చడానికి ఎవరి తరం కాలేదు కడసారిగా తన భార్య పార్థివ దేహం వద్ద బోరున విలపిస్తున్న వెంకన్నను చూసి కంటతడి పెట్టని వారు లేరు ఈ విషయం తెలుసుకున్న ప్రకాశం జిల్లా పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ కొండపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త డాక్టర్ మాదాసి వెంకయ్య వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు అన్ని వర్గాల ప్రజలతో వెంకన్న కలిసిమెలిసి ఉంటాడు అని ప్రజలు చెప్పుకుంటున్నారు అలాంటి వారికి ఇలాంటి కష్టం వస్తుంది అని ఎవరు ఊహించలేదు రత్నకుమారి పార్థివ దేహం వద్ద వెంకన్న బోరున విలపిస్తూ తన భార్యను కల్లారా చూసుకుంటూ బోరున వినిపిస్తున్నాడు ఇది ఏమైనాప్పటికీ వెంకన్నకి ఇలాంటి కష్టం వస్తుందని ఎవరు ఊహించలేదు

# కేసనపల్లి వెస్ట్ జి జి ఎస్ కార్యాలయంలో ప్లాంట్ ఇంచార్జ్ నీ కలసిన బిజెపి నాయకులు....



మలికిపురం పలనాడు జ్యోతి, మార్చ్ 21: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం కేసనపల్లి వెస్ట్ జి జి ఎస్ కార్యాలయం లో బిజెపి నాయకులు ప్లాంట్ ఇంచార్జ్ నాయక్ తో సమావేశమయ్యారు. విషవాయువు ద్వారా లీక్ అయ్యి అస్వస్థత గురి అయిన సంఘటనపై మాజీ శాసనసభ్యులు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజీ వేమ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం అవ్వకుండా చర్యలు తీసుకోవాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జాతీయ కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ శంకరగుప్తం మేజర్ డ్రైన్ ని అనుకుని ముంపుకు గురై ఉన్న గ్రామాలలో 2500 ఎకరాల కొబ్బరి తోటలు నష్టాలకు గురవుతున్నాయని ఓఎన్జిసి ద్వారా ప్రత్యేక నిధులు ఇచ్చి ముంపుకు గురవకుండా గట్లు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ అడబాల రాంబాబు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మాలే శ్రీనివాస నగేష్, మండల పార్టీ అధ్యక్షులు మేడిచర్ల చాణక్య, నీటి సంఘం ఉపాధ్యక్షుడు కాపిశెట్టి కనకేశ్వరరావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం



శేరిలింగంపల్లి (మార్చ్ 21)పల్నాడు జ్యోతి ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ జలదినోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రపంచ జలదినోత్సవ అవగాహనపై ముద్రించిన గోడ పత్రికను హైదరాబాద్ మహానగర జలమండలి డివిజన్ నెంబర్ 15 జనరల్ మేనేజర్ ఎం. బ్రిజేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వజీవకోటి మనుగడకు గాలి తర్వాత జలమే అత్యవసరమైన ప్రకృతి వనరు అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వజీవకోటి మనుగడకు గాలి తర్వాతజలమేఅత్యవసరమైన ప్రకృతి వనరు అని అన్నారు. వర్షపు నీటిని చుక్కా చుక్కా ఒడిసి పట్టుకుని నీటిని పొదుపుగా వాడుకోవాలి. వృధా చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు హెూనరేందర్ రెడ్డి, శరత్ రెడ్డి,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీహరిబాబు, కౌండిన్యశ్రీ, నందూరి వెంకటేశ్వరరాజు, శివరామకృష్ణ, పాలెం శ్రీను, జనార్ధన్, బాలరాజు,సుధాకర్, యూసుఫ్, రామారావు, శివరామిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయపై అవగాహన కలిగి ఉండాలి



కాళ్ల :పలనాడు జ్యోతి: క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, జాగ్రత్త వహిస్తే పూర్తిగా నయమవుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్.సునీల్ తెలిపారు. శుక్రవారం కాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి, అదనపు జిల్లా వైద్యశాఖ అధికారి బి.భాను నాయక్ ఆదేశాల మేరకు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్సి డాక్టర్ సరాబు సునీల్ అధ్యక్షతన అవగాహనా సదస్సు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ సరాబు సునీల్ మాట్లాడుతూ సివై-టిబి టెస్ట్ ప్రాముఖ్యతను వివరించారు. సవై-టీబీ టెస్టులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.భావన, ఎస్ఐ ఎన్.శ్రీనివాసరావు, సిహెచ్ఓ డి.విజయవతి, ఎంపిహెచ్ఇఓ ఎం.పాల్సన్, ఎస్టిఎస్.సృజన, ఎస్టిఎల్ఎస్.చంద్రరెడ్డి, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు. గణపవరం : క్షయపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిహెచ్సి డాక్టర్ పి.కిరణ్మయి అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవం మార్చి 24న జరుగుతుందని చెప్పారు

RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



## సంక్షేమమే పరమావధిగా, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం : పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి (మార్చ్ 21)పల్నాడు జ్యోతి గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 3 కోట్ల 58 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణము పనులకు,పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిలు పాల్గొని శంకుస్థాపనలు చేశారు. నల్లగండ్ల ఎస్‌సి బస్తీ లో రూ.40.00 లక్షలతో సీసీ రోడ్లు,శ్రీ కృష్ణ కాలనీ లో రూ.45.00 లక్షలతో సీసీ రోడ్లు,టీఎన్జీవోస్ కాలనీ లో రూ.53.50 లక్షలతో సీసీ రోడ్లు,నానక్ రామ్ గుడా లో రూ.68.00 లక్షలతో సీసీ రోడ్లు,రాయదుర్గం లోని మంగళ బస్తీ,ఎస్‌సి బస్తీ,కట్టెల బస్తీ లో రూ.38.00 లక్షలతో సీసీ రోడ్లు,రాయదుర్గం లో రూ.30.00 లక్షలతో సీసీ రోడ్లు,టెలికాంనగర్ కాలనీ లో రూ.84.00 లక్షలతో స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపు తున్నామని అన్ని అన్నారు.మన నగరాభివృద్ధి మన చేతుల్లోనే ఉందని, రానున్న రోజుల్లో మౌలిక సదుపాయాల కోసం మరిన్ని నిధులు కేటాయించి, గచ్చిబౌలి డివిజన్‌లోని అన్ని ప్రాంతాలను వేగవంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా గత నాలుగు సంవత్సరాలుగా కోట్లాది రూపాయల నిధులతో గచ్చిబౌలి డివిజన్‌ను మోడ్రన్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దామని, రానున్న రోజుల్లో కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలో ఆదర్శవంతమైన డివిజన్‌గా మారేందుకు కృషి చేస్తానని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా తమ చేస్తున్నామని

## కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ్ భారత్



శేరిలింగంపల్లి, (మార్చి 21)పల్నాడు జ్యోతి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రి లో జాతీయ చొరవ స్వచ్ఛ్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ఆసుపత్రులలో పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతో డాక్టర్ విజయలక్ష్మి డి సి హెచ్ ఓ కామారెడ్డి తన బృందంతో కలిసి కొండాపూర్ ఆసుపత్రిని సందర్శించారు.సూపరిండెంట్ డాక్టర్ రాగిణి రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు.స్వచ్ఛ భారత్ శుభ్రత, పరిశుభ్రత, పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతోనే ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నా మని, రోగులకు ఇన్ఫెక్షన్ లను రాకుండా నియంత్రించ వచ్చు అని అన్నారు. డి హెచ్ కొండాపూర్‌లో కాయకల్ప్ అసెస్‌మెంట్ పూర్తి చేసారు, ఈ కార్యక్రమంలో ఆర్ .ఎం .ఓ, డాక్టర్ చంద్ర కృష్ణ డాక్టర్లు, నర్సులు, ఆయాలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తటవర్తి

కావలి పలనాడు జ్యోతి మతిస్థిమితం లేని సంపంగి భూదేవి అనే మహిళ 11 నెల క్రితం రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం నుంచి తప్పిపోయి కావలికి చేరుకోవడం జరిగింది.కొందరు ఆర్యవైశ్య నేతలు ఆ మహిళ వివరాలను సేకరించేందుకు సామాజిక మాధ్యమాలలో ఫోటోను పెట్టడం జరిగింది. సమాచారం తెలుసుకున్న సంపంగి భూదేవి కుటుంబ సభ్యులు ఆర్యవైశ్య సంఘాన్ని సంప్రదించారు. శుక్రవారం రోజున ఒకటో పట్టణ సిఐ ఫిరోజ్ ఖాన్ సమక్షంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ ,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు ఆర్యవైశ్య సంఘం సభ్యులు సంపంగి భూదేవిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించి మానవత్వం చాటుకున్నారు. మహిళ కుటుంబ సభ్యులు ఆర్యవైశ్య సంఘానికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా సిఐ ఫిరోజ్ మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ ని వారి సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలోఆర్యవైశ్య సంఘం సెక్రటరీ ఓరుగంటి రామకృష్ణ,ట్రెజరర్ కళ్యాణ్ చక్రవర్తి, సభ్యులు ఓరుగంటి సురేష్ బాబు, నేరేళ్ల శివ, వేముల సునీల్, చెక్క అజయ్, గంగిశెట్టి నందకిషోర్, మధు రెడ్డి, గాదంశెట్టి మధు, విఎంఎన్‌ఆర్ మాలి పాల్గొన్నారు.

## తెనాలి నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదర సోదరిమణులకు ఇఫ్తార్ విందు



తెనాలి పలనాడు జ్యోతి తెలుగు యువత తరపున మైనార్టీ సోదర సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగినది. కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిగా పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనూకాంబికా కొత్తపూలు ఉత్సవాలు

ఆలమూరు (కోనసీమ) :పలనాడు జ్యోతి: మండలంలోని చింతలూరులో వేంచేసియున్న శ్రీనూకాంబికా అమ్మవారి జాతర, తీర్థ మహౌత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కొత్తపూలు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవదాయ, ధర్మాదాయశాఖ ఈఓ ఉండవల్లి వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు విశేష ఆదరణ లభిస్తుంది. స్థానిక అమ్మవారి ఆలయంలో మన్యసీమ నుంచి తీసుకువచ్చిన మోదుగుపూలను పెద్దగరగకు అలంకరించి నాలుగవ విడత కొత్తపూల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చర్మ వాయిద్యాల దరువుకు అనుగుణంగా ఆలయ ఆసాధుల కళాకారుల బఅంద సభ్యులు అత్యధిక గరగలను నెత్తిన ధరించి చేసిన గరగ నఅత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ




కావలి, పలనాడు జ్యోతి కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబు సహకారంతో అభివృద్ధి సంక్షేమం ఎజెండాగా ముందుకు పోవడం జరిగింది అని,అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రూ, 3,17,09,492 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశాంఅని,నేడు 92,మంది లబ్ధిదారులకు 80,79,427/- సీఎంర్ఫ్ చెక్కులు పంపిణీ చేసాముసీఎం సహకారంతో చెక్కులు పంపిణీ లో రాష్ట్రంలో కావలి రెండో స్థానం, జిల్లాలో నెంబర్ వన్ స్థానంలో ఉన్నాము అని అన్నారు రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు రోజుకు 18 గంటలు కష్టపడి పనిచేస్తున్నారుఅనినమోదు చేసుకున్న నెల రోజుల్లోనే సీఎం సహాయనిధి లబ్ధిదారులకు అందిస్తున్న ఘనతటిడిపిప్రభుత్వానిదిఅనితెలిపారు...మరియుఆరోగ్యశ్రీ కింద అందుబాటులోకి రాని వైద్య ఖర్చులు సీఎం సహాయనిధి ద్వారాలబ్ధిదారులకు అందజేస్తున్నాముఅనిఅన్నారు.సీఎం చంద్రబాబుసహకారంతో కావలి నియోజకవర్గాన్నిఅభివృద్ధి పదంలో నడిపిస్తాంఅని తెలిపారు

## షాది ఖానా నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి బీసీ



బనగానపల్లె (నంద్యాల) :పలనాడు జ్యోతి: పట్టణంలో షాదీఖానా భవన నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు , భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో మైనార్టీ సోదరుల కోసం నిర్మించ తలపెట్టిన షాదీఖానా భవన నిర్మాణ పనులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. షాదీఖానా పనులను పర్యవేక్షించి, త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ షాదిఖాన నిర్మాణ పనులను నిలిపి వేశారని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా అంసపూర్తిగా నిలిచిపోయిన షాదీఖానాభవన నిర్మాణపనులకోసం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు రూ. కోటి విడుదల చేసి, పనులను పున: ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ నాగ శ్రీనివాసులు, ఈ వోఆర్ డి సతీష్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ఎటపాక సిఐ కన్నప్ప రాజు



ఎటపాక,మార్చి 21 పలనాడు జ్యోతి : అల్లూరి జిల్లా మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ కూడలి లో గురువారం సాయంత్రం మత్తు పదార్థాలు వాడితే కలిగే నష్టాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలలో ఒకటైన గంజాయికి దూరంగా ఉండాలని ఎటపాక మండలం సీఐ కన్నప్ప రాజు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇప్పటికే బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సిఐ తెలిపారు. గంజాయి రహితం చేయాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. గంజాయికి బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంటుందని, దాని వల్ల తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రంబాల నాగేశ్వరరావు, కణితి మధు,సోందే రమేష్,ఉండేటి.వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం : జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట (చిత్తూరు) :పలనాడు జ్యోతి: గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని ముదరం దొడ్డి గ్రామపంచాయతీ నడిపేపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి జడ్పీ నిధులతో నూతన బోరు మంజూరు చేసి పనులు ప్రారంభానికి శుక్రవారం పూజలు నిర్వహించారు.

# రికార్డు స్థాయిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

- ప్రతి కుటుంబానికి పెద్ద దిక్కుగా ముఖ్యమంత్రి చంద్రబాబు
- కావలి నియోజకవర్గలో 51 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- కొండబిట్రగుంట బ్రహ్మో త్సవాలు దిగ్విజయం గా నిర్వహించాము
- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి




కావలి పలనాడు జ్యోతి నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సీఎం సహాయనిధి చెక్కులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 92 మంది లబ్ధిదారులకు రూ.80,79,427 చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన సహకారంతో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్రం ముందుకు సాగుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రూ.3,17,09,492 సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి పెద్ద దిక్కుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉంటున్నారని అన్నారు. అనారోగ్యం బారిన పడి వివిధ హాస్పిటల్ లో చికిత్స పొందిన వారికి సాయం అందిస్తూ ఆ కుటుంబాలకు నేనున్నానన్న భరోసా ముఖ్యమంత్రి కల్పిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీలో రాష్ట్రంలో కావలి రెండో స్థానంలో, జిల్లాలో మొదటి స్థానలో ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి చంద్రబాబు రోజుకి 18 గంటలు పనిచేస్తున్నారని అన్నారు. గత 9 నెలలుగా కూటమి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కావలి నియోజకవర్గంలో 51 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంత్రులు, ఇంచార్జి మంత్రి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలవడం జరిగిందని, రైతుల సమస్యలు తెలపడం జరిగిందని, రైతుకు తప్పక మేలు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. కావలి కి సంబందించిన సమస్యలను అసెంబ్లీ లో ప్రస్థావించడం జరిగిందని తెలిపారు. కొండబిట్రగుంట బ్రహ్మో త్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నానని తెలిపారు. 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఫరూక్ సతీమణి మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంత రావు, అల్లూరు మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు, కావలి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రశాంతంగా 3వరోజు పదో తరగతి పరీక్షలు



గోకవరం :పలనాడు జ్యోతి: గోకవరం మండలంలోని ఐదు పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారిణి బి గౌరమ్మ తెలిపారు.కామరాజు పేట హై స్కూల్ నందు 176 మందికి గాను 175 మంది అయ్యారని, ఒకరు గైర్హాజరయ్యారు. గోకవరం హై స్కూల్ నందు 237మందికి గాను 235 మంది అయ్యారని, ఇద్దరు గైర్హాజరు. రంపయరంపాలెం హైస్కూల్ నందు 109 మందికి గాను 109 మంది హాజరయ్యారని. వీరలంకపల్లి బాలికల గురుకుల పాఠశాల నందు 84 మందికి గాను 83 మంది హాజరయ్యారని, ఒకరు గైర్హాజరు. భూపతిపాలెం ఏపీఆర్ఎస్ బాలుర గురుకుల పాఠశాల నందు 138 మంది విద్యార్థులకు గాను 135 మంది హాజరయ్యారని, ముగ్గురు గైరాజరైనట్లు తెలిపారు. 5 సెంటర్ లలో మొత్తం 744 మంది విద్యార్థులకు గాను 737 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఏడుగురు గైరాజరైనట్లు ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు.

## ప్రభుత్వ లక్ష్యం మేరకు అధికారులు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



పల్నాడు జిల్లా :పలనాడు జ్యోతి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతికి, రాజకీయాలకు తావు లేకుండా పనులు కూలీలలకు కేటాయించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం అమరావతి నుండి జిల్లా కలెక్టర్లు, సంబందిత శాఖ అధికారులతో పల్లె పండగ, ఫాం పాండ్స్, జాతీయ ఉపాధి హామీ పథకంపై ప్రిన్సిపల్ సెక్రటరి శశి భూషణ, కమిషనర్ తేజ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు కలెక్టరేట్ నుండి విసి లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండుగపై వచ్చిన పనులు సకాలంలో పూర్తి చేయాలని 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికీ జిల్లాలో లక్ష్యం మేరకు పాండ్స్ ఏర్పాటు లక్ష్యంగా మినీ గోకులాలు, అత్యంత నాణ్యత కలిగిన సిసి రోడ్లు నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. ఉపాధి హామీ కూలీలలకు వేతనం పెంచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి. సిద్ద లింగ మూర్తి, డి.పి.ఓ భాస్కర రెడ్డి, డి.ఆర్.డి.ఏ పిడి ఘూన్సీ , సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## యు సి ఐ ఎల్ లో 54వ భద్రతా వారోత్సవాలు




వేముల (కడప) :పలనాడు జ్యోతి: వేముల మండలంలోని స్థానిక తుమ్మలపల్లెలోని యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో 54వ జాతీయ భద్రతా వారోత్సవాల లో ముఖ్య అతిథిగా కడప జిల్లా జిల్లా అటవీ అధికారి శ్రీ ఎం.శివ కుమార్ అలాగే జనరల్ మేనేజర్ (మిల్లు) శ్రీ సుమన్ సర్కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు భద్రత, కార్యాలయ భద్రతను కాపాడుతామని, నిబంధనలను పాటిస్తామని మరియు ప్రమాదాలు వృత్తిపరమైన ప్రమాదాలను నివారించే అలవాట్లను పెంపొందించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సుమన్ సర్కార్ మాట్లాడుతూ నిరంతర భద్రతా మెరుగుదల ప్రాముఖ్యతను పెంపొందించుకోవాలని భద్రత కేవలం ఒక విధానం కాదు ఇది ఒక బాధ్యత అని ప్రమాద రహిత పని వాతావరణాన్ని నిర్ధారించడానికి ప్రతి ఉద్యోగి తమ రోజువారీ పనులలో భద్రతను ఏకీకఅతం చేయాలి అని తెలిపారు. ఈ భద్రత వారోత్సవాల్లో వివిధ భాషలలో వ్యాస రచనలు, నినాదాల పోటీలు, పోస్టర్ తయారీ భద్రతా క్విజ్‌తో సహా వివిధ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతగా గెలిచిన వాళ్లకు ముఖ్య అతిథులచే బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అభిజ్ఞాన్, వాసుదేవ్ రెడ్డి, గౌతమ్ కె., మోహన్ రెడ్డి, విజరుకుమార్, విలియం క్యారీ, పాల్గొన్నారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# గిరిజన భవనము మరియు అంగన్వాడి స్కూలు ఏర్పాటు చేయాలి

## ఏపీ ,తెలంగాణ గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి ఊసవరపు వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరినారు

రేపల్లె పలనాడు జ్యోతి: బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఎస్టీ కాలనీలో ఆక్రమణకు గురైన నివేశ స్థలాలను ఆక్రమణదారులను తొలగించి అర్హులైన గిరిజనులకు నివేశ స్థలాలను గిరిజనులకు ఇప్పించినందు గౌరవ, బాపట్ల జిల్లా కలెక్టర్ వారికి ధన్యవాదములు తెలియజేస్తూ సదరు నివేశ స్థలం లో మా గిరిజనులకు గిరిజనుల శ్రేయస్సు కై గిరిజన భవనం ప్రభుత్వం వారు ఏర్పాటు చేసి దూర ప్రాంతంలో ఉన్న అంగన్వాడి సెంటర్లో విద్యను అభ్యసించుటకై వెళ్ళుచున్న గిరిజన చిన్నారుల కొరకై అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు విన్నవించుకున్నారు. కావున జిల్లా పాలనాధికారి వారు మా గిరిజన నందు దయవుంచి గిరిజన భవనము మరియు అంగన్వాడీ సెంటర్ ను ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ గారిని కోరుచున్నామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఊసవరపు వెంకటేశ్వరరావు, ఏపీ తెలంగాణ గిరిజన ఐక్యవేదిక కార్యదర్శి, బసవ కోటేశ్వరరావు గిరిజన ఐక్యవేదిక స్టేట్ వైస్ ప్రెసిడెంట్, బొడ్డు సుబ్బారావు,గిరిజన ఐక్యవేదిక జిల్లా వైస్ ప్రెసిడెంట్, బొడ్డు వెంకటేశ్వరరావు



గిరిజన ఐక్యవేదిక బాపట్ల జిల్లా ప్రెసిడెంట్, కుంభ శివయ్య, గరికిపాటి శ్రీను, జగన్నాథ కోటేశ్వరావు, కట్టా శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ సమస్య తీరాలంటే మాస్టర్ రింగ్ రోడ్డు కావాలి .. ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం : పలనాడు జ్యోతి: వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణంలో భీమవరం పట్టణం ప్రథమమని, ప్రధాన సమస్య ట్రాఫిక్ అని, ఆ సమస్య తీరాలంటే మాస్టర్ రింగ్ రోడ్డు తప్పనిసరి అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు ట్రాఫిక్ సమస్య పై మాట్లాడారు. భీమవరంలోని యనమదుర్రు డ్రేయిన్ పై మూడు బ్రిడ్జీలు నిర్మించామని, వారికి అప్రోచ్ రోడ్లు లేవని, ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, మాస్టర్ రింగ్ రోడ్డు వేస్తే గాని ట్రాఫిక్ సమస్య తీరుతుందని, మాస్టర్ రింగ్ రోడ్డు తీసుకోవాలని ఎమ్మెల్యే అంజిబాబు కోరారు.



# బాపట్ల పట్టణంలో ట్రాఫిక్ కంట్రోల్ చేయుటకై పోలీస్ అధికారిని నియమించాలి

బాపట్ల పలనాడు జ్యోతి: బాపట్ల జిల్లా బాపట్ల పట్టణం నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా గత ప్రభుత్వంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రత్యేక ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ నీ నియమించడం జరిగిందనీ. అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రజా శ్రేయస్సు కై ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి ఒక ప్రత్యేక అధికారి ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ ను నియమించాలని బహుజన సమాజ్ పార్టీ కోరుకుంటుందనీ పత్రికా సమావేశంలో బీఎస్పీ నాయకులు కాగిత




కోటేశ్వరరావు మరియు గుడే రాజారావు తెలియజేసినారు

# పల్లెనిద్ర కార్యక్రమంలో సమాజంలో జరుగుతున్న నేరాలు గురించి పోలీసుల అవగాహన కల్పించుట









రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు బుధవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం భాగంగా రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తొర్రేడు గ్రామంలో పోలీసు అధికారులు ప్రజలతో ఇంటి ఇంటి తిరుగుతూఅవగాహన కల్పించారు. జిల్లా ఎడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు ఆధ్వర్యంలో, స్థానికంగా జరుగుతున్న నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, రోడ్డు భద్రతా నియమాలు, డయల్ 112, శక్తి యాప్, సోషల్ మీడియా, ఇతర పలు అంశాలపై ప్రజలను జాగ్రత్తగా ఉంచడం కోసం ఈ కార్యక్రమం చేపట్టబడింది. సందర్భంగా, అడిషనల్ ఎస్పీ అల్లూరి వెంకట సుబ్బరాజు ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై, సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించి, చెడు నడత ఉన్న వ్యక్తుల సమాచారాన్ని సేకరించారు. గ్రామ పెద్దలతో కూడా మాట్లాడి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ పల్లెనిద్ర కార్యక్రమం స్థానిక సమస్యలను పరిష్కరించడంలో పోలీసులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై సేకరించిన సమాచారాన్ని ఆధారంగా, స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి పోలీసు శాఖ కృషి చేస్తుందని ఎడిషనల్ ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో రాజానగరం ఇన్స్పెక్టర్ వీరయ్య గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ మనోహర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినుల రక్షణే లక్ష్యం

## జిల్లా వ్యాప్తంగా "శక్తి యాప్" పై పోలీసుల అవగాహన సదస్సులు





రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: విద్యార్థినుల భద్రత జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినుల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, విద్యార్థినులకు "శక్తి యాప్" యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థినులందరూ తమ మొబైల్ ఫోన్లలో "శక్తి యాప్"ను తప్పనిసరిగా ఇన్స్టాల్ చేసుకోవాలని, తద్వారా అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల తక్షణ సహాయం పొందవచ్చని పోలీసులు అవగాహన కల్పించారు. యాప్ యొక్క ఉపయోగాలను, ఎలా ఉపయోగించాలో వివరించారు. విద్యార్థినులకు స్వీయ రక్షణలో భాగంగా, శత్రువుల నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పించారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థినులకు ఆత్మ రక్షణ ఎంతోఅవసరమని, శక్తి యాప్ తో పాటు స్వీయ రక్షణ మెళకువలు కూడా తెలిసి ఉండాలని ప్రతి విద్యార్థినికి వారి కుటుంబ సభ్యులు మార్షల్ ఆర్ట్స్, కరాటే, బాక్సింగ్ వంటి స్వీయ రక్షణ కళలు నేర్పించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన శక్తి యాప్ ను ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించుకోవాలని చెప్పారు. విద్యార్థినుల భద్రతకు "శక్తి యాప్" ఒక ముఖ్యమైన సాధనమని పోలీసులు తెలిపారు. స్వీయ రక్షణ శిక్షణ ద్వారా విద్యార్థినులు తమను తాము రక్షించుకోవచ్చని చెప్పారు. కుటుంబ సభ్యులు కూడా విద్యార్థినుల భద్రత పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమాల ద్వారా, జిల్లా పోలీసులు విద్యార్థినులలో భద్రతా భావాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్నారు.

# రాజమహేంద్రవరం నగరంలో ట్రాఫిక్ సమస్యలపై నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి





రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: కంబాల చెరువు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారం. మదర్ థెరిస్సా పార్కు రూపురేఖలు మార్చేందుకు ప్రణాళికలు. రాజమహేంద్రవరం, మార్చి 20, 2025: రాజమహేంద్రవరం నగరంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి నగరపాలక సంస్థ (మునిసిపల్ కార్పొరేషన్) ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా, నిత్యం రద్దీగా ఉండే కంబాల చెరువు జంక్షన్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలను తగ్గించేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ఈ మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, మాట్లాడుతూ, కంబాల చెరువు మదర్ థెరిస్సా పార్కు పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పార్కు చుట్టూ వాహనాల రాకపోకలను సులభతరం చేయడానికి, ట్రాఫిక్ పోలీసు అధికారులతో త్వరలో సమీక్ష సమావేశం నిర్వహించి, ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామన్నారు. ఈ ప్రణాళికలో ట్రాఫిక్ వ్యవస్థను మెరుగుపరచడం, వాహనాల పార్కింగ్ సౌకర్యాలను పెంచడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలు ఉంటాయని కమిషనర్ తెలిపారు. మదర్ థెరిస్సా పార్కు పరిసరాల్లోని అక్రమ ఆక్రమణలను తొలగించి, వీధి వ్యాపారులకు సరైన పునరావాసం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆక్రమణలను గుర్తించి నమోదు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు, పార్కు చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని ఆయన అన్నారు. మదర్ థెరిస్సా పార్కును మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి, పార్కింగ్ సౌకర్యాలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ గార్గ్ తెలిపారు. అక్రమ ఆక్రమణల తొలగింపు, జంక్షన్ అభివృద్ధి పనులను విజయవంతంగా నిర్వహించి,రాజమహేంద్రవరం నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దడానికి ప్రజల సహకారంకోరారు. మదర్ థెరిస్సా పార్కును రూ. 75 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులతో, రూ. 50 లక్షల రూడా నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను నెల రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన చెప్పారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ ఎం.సి.హెచ్. కోటేశ్వరరావు, సిటీ ప్లానర్ జి. కోటయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మదర్ షా ఆలీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ పి. ప్రసాద్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి



భీమవరం : పలనాడు జ్యోతి: రబీ సీజన్లో రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లకు సిద్ధం కావాలని జిల్లా జాయింట్ టి.కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లపై ధాన్యం సేకరణ కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాల ద్వారా ధాన్యం కొనుగోళ్లపై గ్రామస్థాయిలో రైతులందరికీ పూర్తి అవగాహన కల్పించామని, అలాగే కనీస మద్దతు ధర వివరాలు కూడా తెలియజేశామని తెలిపారు. సాధారణ రకానికి క్వింటాల్‌కు రూ. 2,300, గ్రేడ్-ఏ రకం రూ. 2,320 మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధర కన్నా తక్కువ ధరకు అమ్ముకోకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి. శివరాం ప్రసాద్, డిఎస్ఓ ఎన్.సరోజ, జిల్లా సహకార శాఖ అధికారి ఎం.నాగరాజు, జిల్లా రవాణా శాఖ అధికారి బి.ఉమామహేశ్వరరావు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ వివి.నాగ రాజారావు, మార్కెటింగ్ ఎడి కె.సునీల్ కుమార్, ఎఎస్ఓ ఎం.రవిశంకర్, వ్యవసాయ శాఖ అధికారి ప్రియదర్శిని పాల్గొన్నారు.

# గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

ఉండి : పలనాడు జ్యోతి: నేటి సమాజంలో చిన్నారులు లైంగిక వేధింపులు విద్యార్థి దశ నుంచే ఎదుర్కొంటున్నారని సీనియర్ డివిజన్ సివిల్ జడ్జ్ ఎం.సుధారాణి అన్నారు. గురువారం సాయంత్రం విద్యార్థినులకు ఫోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహనా సదస్సును ఉండి బాలికల వసతి గృహంలో హాస్టల్ వార్డెన్ చిత్రకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ డివిజన్ సివిల్ జడ్జ్ ఎం.సుధారాణి మాట్లాడుతూ చిన్నారులు అపరిచిత వ్యక్తులు ఇచ్చే తినుబండారాలు తీసుకోవడంతో కొందరు వారిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, అటువంటి చిన్నారులకు వారి ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం ఫోక్సో చట్టం తీసుకువచ్చిందన్నారు. చిన్నారుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే వెంటనే తల్లికి గాని, దగ్గర్లోని పోలీస్ స్టేషన్ వద్ద గాని ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం ప్రతి మండలంలోని విద్యార్థినులకు




గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు ఎన్.సుదీర్, పి.అంబేద్కర్, ఎంబి.భవాని, పాల లక్ష్మి, ఆకివీడు సిఐ జగదీశ్వరరావు, ఉండి ఎస్ఐ మహమ్మద్ నసీరుల్లా పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అద్దేపల్లి కోడలు మృతి

పాలకొల్లు :పలనాడు జ్యోతి: విద్యాదాత, వితరణశీలి పాలకొల్లు మాజీ ఎమ్మెల్యే అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి కోడలు అద్దేపల్లి రత్నమాల (80) గురువారం ఉదయం పాలకొల్లు లోని వారి స్వగృహంలో మృతి చెందారు. ఆమె భర్త రాంప్రసాద్ పది సంవత్సరాలు క్రిందటి మృతి చెందారు. వారికి ఐదుగురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. మాజీమంత్రి ముత్తా గోపాలకృష్ణ కుఆమె స్వయంగా చెల్లెలు. ఆమె మృతి పట్ల మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యేలు బంగారు ఉషారాణి, డాక్టర్ బాబ్జి, అల్లు వెంకట సత్యనారాయణ, చాంబర్ అధ్యక్షులు కారుమూరి నరసింహారావు, ఎఎంసి మాజీ అధ్యక్షులు ఉన్నమట్ల కబర్ది, గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, బంగారు కృష్ణబాబు సంతాపం వ్యక్తం చేశారు. పాలకొల్లు పట్టణంలోని పాత లీలా మహల్, రంజని థియేటర్, మయూరి హోటల్ లలో ఆమె భాగస్వామి. ఆమె మృతి పట్ల ఛాంబర్ సభ్యులు తీవ్ర సంతాపం తెలిపారు.



# సంపాదకీయం

## ఇజ్రాయిల్ మారణకాండ

ఒకపక్క కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉండగానే బుధవారం నాడు గాజాపై ఇజ్రాయిల్ దాడులకు తెగబడడం, వందలమంది ప్రాణాలను బలిగొనటం అత్యంత దుర్మార్గమైన చర్య. కాల్పుల విరమణకు సంబంధించిన రెండో దశ చర్చలు ఈ కాల్పుల మధ్యనే జరుగుతాయంటూ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు హూంకరించటం తీవ్రమైన బరితెగింపు! అమెరికా వత్తాసును చూసుకొని, అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఇజ్రాయిల్ మళ్లీ ఈ మారణకాండకు తెగించింది.

2023 అక్టోబరు ఏడో తేదీన మొదలైన ఇజ్రాయిల్ దాడుల పర్వం అంతకంతకూ తీవ్రమై, జాతిహననమే లక్ష్యంగా సాగింది. 2025 జనవరిలో కాల్పుల విరమణ ఒప్పందం జరిగే సమయానికి దాదాపు 50 వేల ప్రాణాలను బలిగొంది. లక్షా 12 వేల మంది గాయపడ్డానికి కారణమైంది. దాడుల సమయంలో నెతన్యాహు ప్రభుత్వం అన్ని మానవీయ విలువలను, చట్ట నిర్దేశాలను కాలరాసింది. పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించుకుంటూ ప్రజలను గాజా ప్రాంతం వైపు తరుముతూ, అక్కడ కిక్కిరిసిన జనాలపై వైమానిక దాడులకు దిగింది. నివాస ప్రాంతాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, శరణార్థి శిబిరాలు, వివాహ ఊరేగింపులు, సహాయక కేంద్రాలూ %@% ఇలా అన్నింటిపైనా బాంబుల వర్షం కురిపించి, పెద్ద సంఖ్యలో సామాన్యుల ప్రాణాలను పొట్టన పెట్టుకొంది. మృత్యువాత పడ్డ వారిలో మహిళలు, బాలలూ అధిక సంఖ్యలో ఉండటానికి నెతన్యాహు నిరంకుశ నెత్తుటి దాహమే కారణం. ఐక్యరాజ్య సమితి, అనేక దేశాలూ ఈ దుర్మార్గం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసినా, దాడులను నిలిపివేయాలని కోరినా ఇజ్రాయిల్ లక్ష్యపెట్టలేదు.

తాను అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధానికి తెర పడుతుందని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ %@% కొద్ది రోజులకే తన అసలు రూపం బయట పెట్టుకున్నాడు. పాలస్తీనాను విధ్వంసం చేసిన ఇజ్రాయిల్‌కు వంత పాడడం మొదలు పెట్టాడు. గాజా ప్రాంతాన్ని తాము స్వాధీనం చేసుకుంటామని, అక్కడి ప్రజలు ఇతర దేశాల రక్షణలోకి వెళ్లిపోవాలంటూ చేసిన సూచనను అరబ్ దేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. హమాస్‌ను ఉద్దేశించి తాజాగా ట్రంప్ చేసిన హెచ్చరికలు శాంతిని నెలకొలిపే మధ్యవర్తిలా కాక దురాక్రమణదారు బెదిరింపుల్లా ఉన్నాయి. 'మీ దగ్గర ఉన్న బందీలందరినీ వెంటనే వదిలిపెట్టండి. లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయం'టూ నెతన్యాహు, ట్రంప్ ఒకే స్వరంతో బెదిరించటం కాల్పుల విరమణ ఒప్పందానికి విరుద్ధంగా ఉంది. ఇజ్రాయిల్ చెరశాలల్లో ఉన్న వేలాదిమంది పాలస్తీయన్లను విడుదల చేయటం, దానికి ప్రతిగా హమాస్ తన వద్ద ఉన్న బందీలను విడిచిపెట్టటం అనేది ఒప్పందంలో ఒక భాగం. దానికి కొనసాగింపుగా రెండో విడత చర్చలు కూడా జరపాల్సి ఉంది. కానీ, ఇజ్రాయిల్ అందుకు సిద్ధంగా లేదు. పాలస్తీనా భూభాగంలో తన బలగాలను కొనసాగిస్తూ, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కవ్వింపు చర్యలకు దిగుతోంది. ఈ ఒప్పంద కాలంలోనే ఇజ్రాయిల్‌కు అమెరికా రూ.6.38 లక్షల కోట్ల విలువైన బాంబులు, క్షిపణులను విక్రయించే ఒప్పందం కుదిరింది. 20 లక్షల మంది పాలస్తీయన్లకు జోర్డాన్‌లో ప్రత్యామ్నాయ నివాసం కల్పించాలని ఆదేశ రాజును ట్రంప్ ఆదేశించాడు. చెప్పినట్టు చేయకపోతే తమ దేశం నుంచి సహాయం నిలిపివేస్తామని బెదిరించాడు. ఈ విధంగా పశ్చిమాసియాలో నిత్యం అశాంతిని రాజేయటానికి, ఉద్రిక్త పరిస్థితులు కొనటానికి అమెరికా ఆజ్యం పోస్తోంది. తాము చెప్పినట్టు వినాలని, లేకుంటే దాడులనో, సహాయ నిరాకరణనో ఎదుర్కోవల్సి ఉంటుందని నేరుగా బెదిరించటం సమస్యలను మరింత జఠిలం చేస్తోంది.

తాజాగా ఇజ్రాయిల్ కిరాతకమైన వైమానిక దాడులకు దిగటం ద్వారా తాము రెండు విడత చర్చలకు సుముఖంగా లేమని సంకేతాలిచ్చింది. మార్చి 2 నుంచి గాజా ప్రజలకు తాగునీరు, తిండి, మందులు, ఇతర నిత్యావసర వస్తువులు అందకుండా చేసింది. ప్రజలను ఆకలితో, రోగాలతో అల్లాడేలా చేసి, ఆపై దాడులు చేసి, పాలస్తీనాను పూర్తిగా దురాక్రమణ చేయాలనేది నెతన్యాహు అమానుష వ్యూహంగా కనిపిస్తోంది. అమెరికా కనుసన్నల్లో జరుగుతున్న ఈ దారుణ మారణకాండకు నిరసిస్తూ అంతర్జాతీయ సమాజం గొంతెత్తాలి. దాడులను విరమించి, శాశ్వత శాంతి నెలకొనేలా చర్చల ప్రక్రియ ప్రారంభించాలని ఒత్తిడి చేయాలి.

## నవోదయ 2.0 ప్రచార రథము

అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 21 :సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నవోదయం 2.0 నిమిత్తం 1).కామనగరువు,

2) రెడ్డిపల్లి

3).వడ్డిగూడెం

4).రంగాపురం

6). తండవపల్లి గ్రామాలలో నాటుసారా తయారు చేయుట వలన అమ్ముట వలన మరియు త్రాగుట వలన కలిగే నష్టాలను వివరిస్తూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అమలాపురం వారి ఆధ్వర్యంలో ప్రచారం చేస్తూ, తిరిగి బ్యానర్లు స్టిక్కర్లు అతికించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల యొక్క సచివాలయ సిబ్బంది, అమలాపురం ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ అయిన వీ టి వివి సత్యనారాయణ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ అయిన పి.బాలాజీ సిబ్బంది పాల్గొన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి: సిపిఎం



నందికొట్కూరు :పలనాడు జ్యోతి: పట్టణంలోని మారుతి నగర్, విలేకరి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కల్వర్టులు, చౌక దుకాణం, ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా మారుతి నగర్, హాజీ నగర్, విలేఖరి కాలనీలో ఆ పార్టీ నాయకులు ఉస్మాన్ భాష, సాహిదాభి, శివ, నాయక్, కాలనీ వాసులతో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ హాజీ నగర్, మారుతి నగర్, విలేకర్ కాలనీలో, ప్రధానంగా పేదలు నివాసం ఉంటున్నారని, విలేకరి కాలనీలో రోడ్లు ,డ్రైనేజీ కాలువలు లేకపోవడం, మారుతి నగర్ లో సిసి రోడ్లు ఉన్న డ్రైనేజీ కాలువలు, కల్వట్లు లేక వర్షాకాలంలో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరి ఇంట్లో సామాన్లు తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు ,ఇంత జనాభా ఉన్న కాలనీలో చౌక డిపో, ప్రాథమిక పాఠశాల లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందుల గురవుతున్నారు. దోమల బెడద తో ప్రజలు గోపాల పాడిన పడుతున్నారని ఆరోపించారు. మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని వారు కోరారు, పబ్లిక్ కుళాయిలు కాలనీలో ఏర్పాటు చేయాలన డిమాండ్ చేశారు.

# మనసులో మాట

## మన చరిత్ర అసమగ్రం!



జాతీయోద్యమ స్ఫూర్తి, సాయుధ పోరాట దీప్తుల ఉమ్మడి జ్ఞాపకం నంబూరి పరిపూర్ణ. ఆనాడు దేశభక్తి గీతాలను ఆలపిస్తూ, సామాన్యుల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించేందుకు కృషి చేశారు. విద్యార్థి సంఘం నాయకురాలిగా సాయుధ పోరాటంలో పాల్గొని ధీరవనితగా నిలిచారు. సామ్యవాద సిద్ధాంతపు వెలుగుదారుల్లో మొదలైన ఆమె జీవన ప్రస్థానం ఆనాటి చరిత్రకు సాక్ష్యం. 91 ఏళ్ల పరిపూర్ణ తన ఉద్యమ జీవితంనాటి కొన్ని స్మృతులను, మరికొన్ని సంగతులను నవ్యతో పంచుకున్నారు.

"భారతదేశ స్వాతంత్ర్యోద్యమం అనగానే ఇదంతా కాంగ్రెస్ నాయకుల త్యాగఫలం అనుకుంటాం. గాంధీ టోపీ, ఖద్దరు దుస్తులు ధరించిన వారందరినీ జాతీయోద్యమ నాయకులు అనలేం. మహాత్మాగాంధీ సత్యాగ్రహానికి సమాంతరంగా ఖుదీరాంబోస్, భగత్‌సింగ్, నేతాజీ వంటి అసమాన యోధుల సాయుధ మార్గం సాగింది. భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం నడిచింది. అయితే, జాతీయోద్యమ చరిత్రలో కాంగ్రెస్ పార్టీలోని కొందరు వ్యక్తులకు మినహా మిగతా ఉద్యమ శక్తులకు అంతగా ప్రాధాన్యత లభించలేదు. కనుక మన జాతీయోద్యమ చరిత్ర అసమగ్రం అంటాను. కమ్యూనిస్టులకు చోటులేని స్వాతంత్ర్యోద్యమ చరిత్ర అసంపూర్ణం. వారి త్యాగాలకు తగిన గుర్తింపు లభించలేదనేదే నా ఆవేదన.

చరిత్రకెక్కని నిజాలు...సోషలిస్టు రష్యాను అభిమానించే నెహ్రూ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించారు. మనది కూడా సామ్యవాద దేశంగా మారుతుందేమోననే భయమే దీనికి కారణం. అంతేకాదు, గాంధేయవాదులమని చెప్పే కాంగ్రెస్ నాయకులు కొందరు ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల్లో కాన్సన్‌ట్రేషన్ క్యాంపులు పెట్టి మరీ కమ్యూనిస్టులను వేధించారు. ఆంధ్రాలో అయితే ఆనాటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదేశాలతో మలబారు పోలీసులు, సీఆర్పీఎఫ్ దళాలు కృష్ణా జిల్లాలోని కాటూరు, ఎలమర్రు గ్రామాల్లోని కమ్యూనిస్టు పార్టీ సానుభూతి పరుల ఇళ్లమీద దాడులు చేశారు. ఆడవాళ్లమీద అకృత్యాలకు పాల్పడ్డారు. ఇలా కొన్ని వందల మంది అశువులు బాశారు. మరి వారంతా ఉద్యమించిందీ, ప్రాణాలు పోగొట్టుకున్నదీ దేశం కోసమే కదా! స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఆ ప్రాణాలకు విలువ లేదా?

ఆకలియాత్రలు...మా సొంత ఊరు కృష్ణా జిల్లాలోని బొమ్మలూరు. పెరిగింది మాత్రం గన్నవరం తాలూకాలోని బండారిగూడెంలో. మేము ఆరుగురు సంతానం. మా పెద్దన్న శ్రీనివాసరావు, చిన్నన్నయ్య దుర్వాస మహర్షి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. వారిని చూసి నేనూ చిన్నతనం నుంచి సభలు, సమావేశాల్లో పాల్గొని, దేశభక్తి గీతాలు పాడేదాన్ని. ఒకసారి మా పెద్దన్న నేతృత్వంలో గన్నవరం పరిసర గ్రామాల్లో 'ఆకలియాత్రలు' పేరిట బ్రిటిష్ వారి దోపిడీకి వ్యతిరేకంగా ఇంటింటి ప్రచారం జరిగింది. అప్పుడు ఏడేళ్ల వయసున్న నేనూ అందులో పాల్గొన్నాను.

బాల ప్రహ్లాదుడిగా నటించా...రెండవ ప్రపంచ యుద్ధ సహాయనిధి సేకరణ కోసం మా స్కూల్ టీచర్లు విజయవాడలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అప్పుడు పదేళ్ల వయసున్న నేను 'పాదుకా పట్టాభిషేకం' నాటకంలో భరతుడి పాత్ర పోషించాను. అందులో నా నటన చూసిన మీర్జాపురం జమీందారు 'భక్తప్రహ్లాద' సినిమాలో బాల ప్రహ్లాదుడి పాత్రకు నన్ను ఎంపిక చేశారు. అలా 1941లో వచ్చిన శోభనాచల స్టూడియోస్ 'భక్తప్రహ్లాద' చిత్రంలో వేమూరి గగ్గయ్య, చదలవాడ రాజేశ్వరి లీలావతి, మల్లాది రామకృష్ణ శాస్త్రి వంటి హేమాహేమీలతో నటించాను. ఆ తర్వాత సినిమాల్లో అవకాశం వచ్చినా, చదువుకు దూరం కావడం ఇష్టంలేక వద్దన్నాను. 75ఏళ్ల కిందట...1947, ఆగస్టు 15వ తేదీ. పరాయి పాలన పీడ వదిలిందనే ఉత్సాహంతో ఊరూరా సంబరాలు అంబరాన్నంటాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందనే సంతోషంతో చాలామంది డప్పుల వాద్యాలతో, దేశభక్తి నినాదాలతో ఊరేగింపులు జరిపారు. మిఠాయిలు పంచుకున్నారు. అప్పుడు నేను కాకినాడ పీఆర్ కాలేజీలో ఇంటర్ చదువుతూ... స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘంలో చురుగ్గా పనిచేస్తున్నాను. సమకాలీన రాజకీయ పరిస్థితులమీద స్పష్టమైన అవగాహన ఉంది. దేశ విభజనను జీర్ణించుకోలేక నేను ఆ వేడుకల్లో పాల్గొనలేదు.గోదావరి పుష్కరాల్లో దేశభక్తి గీతాలు...ఇది 1944 నాటి మాట... రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఖైదీగా ఉన్న మా అన్నయ్యను చూసేందుకు వెళ్లాం. అదే సమయంలో గోదావరి పుష్కరాలు కావడంతో రాజమండ్రి వీధుల నిండా జనసందోహమే! ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించేందుకు ఇదే సరైన సందర్భమని భావించిన తూర్పుగోదావరి జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు ... పుష్కరాల్లో జనం కూడిన ప్రతిచోటా సమావేశాలు నిర్వహించారు.. ఆ వేదికలపై నేను దేశభక్తి గీతాలు పాడేదాన్ని. నెలరోజులు అక్కడే ఉన్నాను.. ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మహీధర జగన్మోహనరావు చొరవతో నా పాఠశాల విద్య రాజమండ్రిలోనే కొనసాగింది.

# ఆయుష్

## గర్భిణిలు వ్యాయామం చేయొచ్చా! నిపుణులు ఏమంటున్నారంటే!



గర్భిణిలు వ్యాయామం చేయొచ్చా! నిపుణులు ఏమంటున్నారంటే!అన్నపూర్ణ మ్యారేజెస్ వరల్డ్ వైడ్‌గా తెలుగు వారు ఎక్కడున్నా అన్ని కులముల వారికి పెళ్లి సంబంధములు కుదర్చడంలో టాప్ పొజిషన్సంఎఎ 93979 79750గర్భిణులు వ్యాయామాలకు దూరంగా ఉంటూ ఉంటారు. పూర్వం వ్యాయామాలు చేసే అలవాటు ఉన్నవాళ్లు కూడా గర్భంతో వ్యాయామాలు చేయడానికి భయపడుతూ ఉంటారు.. నిజానికి వ్యాయామంతో సుఖ ప్రసవం జరిగే అవకాశాలు మెరుగవుతాయి. అయితే ఎలాంటి వ్యాయామాలు సురక్షితమైనవో వైద్యులను అడిగి తెలుసుకుని, ఆ వ్యాయామాలనే సాధన చేయాలి. వ్యాయామంతో కటి కండరాలు, ఎముకలు దృఢపడతాయి. అంతే కాదు. ప్రసవ సమయంలో, ప్రసవం తర్వాత అవసరానికి మించి బరువు పెరిగే సమస్య తప్పుతుంది. ప్రసవ నొప్పులు కూడా తగ్గుతాయి. ప్రసవం తర్వాత కోలుకునే సమయం కూడా తగ్గుతుంది. కాబట్టి ఎలాంటి ప్రసవసంబంధ, పునరుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు లేనివారు తేలికపాటి వ్యాయామాలు గర్భిణిగా ఉన్న సమయంలోనూ చేయవచ్చు. ఇలాంటి వ్యాయామాలు చేయకూడదుపొత్తికడుపు మీద ఒత్తిడి పెంచే వ్యాయామాలతో పాటు, పరుగు, గెంతడం లాంటి వ్యాయామాలు చేయకూడదు. ఎంత ఫిట్‌గా ఉన్నవాళ్లైనా సరే వైద్యులను సంప్రతించకుండా ఎలాంటి వ్యాయామాలు చేయకూడదు. జంపింగ్ జాక్స్, స్క్వాట్స్, స్కిప్పింగ్, ఎక్కువ బరువులతో కూడిన వ్యాయామాలకు దూరంగా ఉండాలి. గర్భదశలో శరీరం ఎన్నో మార్పులకు లోనవుతూ ఉంటుంది. ఒత్తిడిని భరిస్తూ ఉంటుంది. రక్త పరిమాణం పెరగడం, ఫలితంగా రక్తపోటు పెరగడం లాంటి మార్పులూ జరుగుతూ ఉంటాయి. కాబట్టి విపరీతంగా అలసటకు లోను చేసేవి, విపరీతంగా చమటలు పట్టించేవి, ఊపిరి ఆడనంతగా ఒత్తిడికి లోను చేసే వ్యాయామాలకు దూరంగా ఉండాలి. వాకింగ్‌ఇది గర్భిణులకు సురక్షిత వ్యాయామం. తక్కువ తీవ్రతతో కూడిన ఈ వ్యాయామంతో గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. అయితే వేగం సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవాలి. నడుస్తున్నప్పుడు ఒక వాక్యం పూర్తిగా మాట్లాడలేకపోతున్నారు అంటే, అవసరానికి మించి శరీరాన్ని కష్టపెడుతున్నారు అని అర్థం. కాబట్టి వేగం తగ్గించి, సౌకర్యవంతంగా ఉండే వేగంతోనే నడవాలి. తొమ్మిదవ నెల నిండేవరకూ కూడా నడక కొనసాగించవచ్చు. జాగింగ్‌ఎంతో అనుభవం ఉన్న జాగర్ అయితేనే గర్భం దాల్చిన తర్వాత కూడా జాగింగ్ చేయవచ్చు. అయితే జాగింగ్ వేగం, దూరం మాత్రం తగ్గించుకోవాలి. శరీరం కుదుపులకు గురయ్యేలా జాగింగ్ చేయకూడదు. అలాగే నెలలు నిండేకొద్దీ శరీరం బరువు పెరుగుతుంది కాబట్టి జాగింగ్ వేగం తగ్గించాలి. జాగింగ్ ఇబ్బందిగా అనిపించినప్పుడు ఆపేసి, నడకతో సరిపెట్టుకోవాలి. ఈతగర్భిణులకు అన్నివిధాలుగా సురక్షితమైన వ్యాయామం ఇది. పెరిగిన శరీర బరువుతో అలసిన శరీరాలు ఈతతో సేద తీరతాయి. శరీరం తేలికైన భావన కలుగుతుంది. గుండె వేగం పెరిగి రక్తప్రసరణ మెరుగవుతుంది. స్వాంతన కూడా దక్కుతుంది. యోగాగర్భం దాల్చినప్పుడు, కండరాలు, లిగమెంట్లు సాగుతాయి. ఈ స్థితికి శరీరం తట్టుకోవాలంటే అందుకు తోడ్పడే యోగాసనాలు వేయాలి. అయితే పూర్వ అనుభవం ఉన్నప్పుడు మాత్రమే అనుభవజ్ఞులైన శిక్షకుల సమక్షంలో యోగాసనాలు సాధన చేయాలి.

వెయిట్ ట్రైనింగ్‌గర్భిణిగా ఉన్న సమయంలో కండర నిర్మాణానికి వెయిట్ ట్రైనింగ్ చేయవచ్చు. అయితే బరువులను పట్టుకుని వెల్లకిలా పడుకుని చేసే వ్యాయామాలు చేయకూడదు. ఎక్కువ బరువులను ఎత్తే ప్రయత్నం చేయకూడదు. పొత్తికడుపు కండరాల మీద ఒత్తిడి పడే భంగిమల్లో వెయిట్ ట్రైనింగ్ చేయకూడదు. మరీ ముఖ్యంగా నాల్గవ నెల నుంచి తొమ్మిదవ నెల గర్భం సమయంలో బరువులతో కూడిన వ్యాయామాలకు దూరంగా ఉండాలి.

కీళ్ల జాగ్రత్తప్రసవ సమయంలో వ్యాకోచించడానికి అనువుగా గర్భిణిగా ఉన్న సమయంలోనే కీళ్లు కొంత వదులవుతాయి. ఈ సమయంలో కటి ప్రదేశంలోని కీళ్లు వదులుగా మారతాయి. కాబట్టి కటి ప్రదేశంలో బరువు పడే వ్యాయామాలకు దూరంగా ఉండాలి. యోగా, ఈత, నడక, పైలేట్స్ లాంటి వ్యాయామాలకే పరిమితం అవడం మేలు. వీటికి బదులు ఎగిరి దూకడం, గెంతడం లాంటి వ్యాయామాలు చేయకూడదు.

సమతౌల్యం జాగ్రత్తగర్భంతో శరీరం బరువు పెరుగుతుంది కాబట్టి పూర్వంలా శరీరాన్ని బ్యాలెన్స్ చేయడం కష్టం. కాబట్టి వ్యాయామం చేసే సమయంలో శరీర కదలికల మీద ఓ కన్నేసి ఉంచాలి. తొట్రుపడడానికి, అదుపు తప్పడానికి వీలున్న వ్యాయామాలు చేయకూడదు. ఒంటి కాలు ఆసరాతో చేసే వ్యాయామాలు చేయకూడదు.

సైక్లింగ్‌సాధారణ సైకిల్ తొక్కడం మంచిది కాదు. దీంతో ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువ. కాబట్టి స్టేషనరీ సైకిల్ తొక్కవచ్చు. ఇది తక్కువ ప్రభావం చూపించినా సురక్షితమైనది కాబట్టి ఈ సమయంలో దీన్ని ఎంచుకోవడమే ఉత్తమం.

వాటర్ ఏరోబిక్స్5వ నెల నుంచి ప్రసవం ముందు వరకూ నీళ్లలో నడుము వరకూ మునిగి ఉండి చేసే ఏరోబిక్ వ్యాయామాలు మంచివి. కండరాలకు సుతిమెత్తని వ్యాయామం అందించే వాటర్ ఏరోబిక్స్ వల్ల బడలిక, అలసట కూడా తొలుగుతాయి. శరీరం మీద వ్యాయామంతో పడే ఒత్తిడి కూడా తక్కువే! నీళ్లలో మునిగి ఉండడం వల్ల కీళ్ల మీద కూడా ఒత్తిడి తగ్గుతుంది.



## కస్టర్డ్ యాపిల్ ఐస్‌క్రీమ్



కావలసినవి: ఫ్యాట్ తీయని పాలు – అర లీటరు, పాల పొడి – అరకప్పు, క్రీమ్ – 100ఎంఎల్, సీతాఫలాలు – మూడు(మీడియం సైజు), పంచదార పొడి – అరకప్పు.

తయారీ విధానం: పాలను ఒక బౌల్‌లోకి తీసుకుని అందులో పాల పొడి వేసి బాగా కలపాలి. ఉండలు లేకుండా చూడాలి. తరువాత పాలను స్టవ్‌పై పెట్టి మరిగించాలి. పాలు మరుగుతున్న సమయంలో స్టవ్ ఆర్పేసి క్రీమ్ వేయాలి. బాగా కలిపి చల్లారనివ్వాలి. చిన్న బౌల్‌లోకి విత్తనాలు తీసేసి సీతాఫలం గుజ్జు తీసుకోవాలి. ఇప్పుడు ఆ గుజ్జును మిక్సీ జార్‌లో వేసి, పంచదార పొడి, మరిగించిన పాలు వేసి బ్లెండ్ చేసుకోవాలి. తరువాత ఒక జార్‌లో పోసి గాలి పోకుండా మూత పెట్టి ఫ్రిజ్‌లో రెండు గంటలు పెట్టాలి. మళ్లీ రెండోసారి మిక్సీలో వేసి బ్లెండ్ చేసి, తిరిగి జార్‌లో పోసి ఫ్రిజ్‌లో కనీసం 8 గంటల పాటు పెట్టాలి. చివరగా చల్లటి ఐస్‌క్రీమ్ సర్వ్ చేసుకోవాలి.

## మ్యాంగో బేక్డ్ యోగర్ట్





మ్యాంగో బేక్డ్ యోగర్ట్కావలసినవి: కండెన్స్‌డ్ మిల్క్ – 300 ఎంఎల్, హంగ్ కర్డ్ – 100గ్రా, క్రీమ్– 100ఎంఎల్, మామిడి పండ్లు – రెండు, పంచదార – 100గ్రా.

తయారీ విధానం: హంగ్ కర్డ్‌ను చిలకాలి. తరువాత పంచదార పొడిని కలపాలి. ఇప్పుడు కండెన్స్‌డ్ పాలు, కుకింగ్ క్రీమ్ వేసి కలియబెట్టాలి. మామిడి పండును చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి వేయాలి. ఒక ట్రేలో పోయాలి. డబల్ బాయిలర్‌లో పెట్టి ఓవెన్‌లో(120డిగ్రీల సెంటీగ్రేడ్) అరగంటపాటు బేక్ చేయాలి. మామిడి పండు ముక్కలతో గార్నిష్ చేసుకుని చల్లటి మ్యాంగో బేక్డ్ యోగర్ట్‌ను సర్వ్ చేసుకోవాలి.

# ఓం అంతర్యామి

## పిల్లలకు ఏది నేర్పించాలి?





మన సమాజంలో ఎక్కువగా రెండు తరాలకు చెందిన ప్రజలు ఉంటారు. ఒక తరం వారు ఒకలా ఆలోచిస్తే, మరో తరం మరో విధంగా ఆలోచిస్తుంది. తమ మాట అందరూ వినాలని ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు. దీంతో తరాల మధ్య అభిప్రాయబేధాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఈ ధోరణి ఇంతకుముందు కాలంలోనూ ఉండేది. కానీ ఈ మధ్య మరీ ఎక్కువయింది. తమ పిల్లలకు ఏది నేర్పించాలో తెలియక, బేధాభిప్రాయాలను ఎలా తగ్గించాలో అర్థంకాక తల్లితండ్రులు అయోమయంలో ఉంటున్నారు. కాలక్రమేణా ఎన్నో మార్పులు వస్తూ ఉంటాయి. ఆచారాలూ, సంప్రదాయాలూ మారుతూ ఉంటాయి. మనం పిల్లలకు గౌరవ మర్యాదలు నేర్పిస్తాం. ఎవరైనా ఏదైనా ఇస్తే 'థ్యాంక్స్' చెప్పమంటాం. మంచీ, మర్యాదా తప్పకుండా నేర్పాల్సిందే. కానీ పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. అంతేకాని బలవంతంగా ఏదీ బోధించలేం. ప్రపంచంలో ఎన్నో మంచి విషయాలు జరుగుతున్నాయి. పూర్వం నార్వేలో విద్యావిధానం తక్కువ స్థాయిలో ఉండేది. దాన్ని మెరుగుపరచడం కోసం... ముందుగా వాళ్ళు హోంవర్క్ తీసేశారు. ఉదయం బడికి వచ్చే పిల్లలకు చదువు మీద శ్రద్ధ ఉండడం లేదు. తరగతి గదిలో ఉన్నా.. 'ఎప్పుడెప్పుడు బయటకు వెళ్ళి ఆడుకుంటామా?' అనేదే ధ్యాస. ఇది గమనించి... కేవలం రెండు గంటలు మాత్రమే చదువుకు కేటాయించారు. మిగిలిన సమయమంతా ఆడుకోవచ్చు. ఈ మార్పు వల్ల జరిగిందేమిటంటే... పిల్లలు రోజంతా బయట ఆడుకొనేవారు. క్లాసులోకి వచ్చాక... చదువు మీద పూర్తి శ్రద్ధ పెట్టడం మొదలెట్టారు. తద్వారా నార్వేలో విద్యా విధానం ఎంతో పురోగతి సాధించింది. ఒకప్పుడు ఆరో స్థానంలో ఉన్న ఆ దేశం ఇప్పుడు మొదటి స్థానాన్ని చేరుకుంది. మన సమాజం ఈ పద్ధతిని అనుసరించగలుగుతుందా? ఆధునికమైన ఏయే పద్ధతులు సఫలమయ్యాయో, ఏవి అందరికీ ప్రయోజనకరంగా ఉంటాయో... వాటిని అవలంబించడం కోసం మనమంతా ఏకం కావాలి. తద్వారా ఒక నూతన శకానికి నాంది పలకాలి. అందులో ప్రతి ఒక్కరూ సఫలీకృతులు కావాలి. ఈనాటి యువతరాన్ని గమనిస్తే.. ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బెలూన్‌లో గాలిని అలాగే ఊదుతూ పోతే ఏమవుతుంది? ఏదో ఒక క్షణంలో పేలిపోతుంది. అలాగే పిల్లల్ని 'నువ్వు ఇలా కావాలి, నువ్వు అలా కావాలి' అంటూ పసితనం నుంచే 'సక్సెస్' అనే గాలిని ఊదుతూ పోతే... ఆ మాటలు వారిలో బాగా నాటుకుపోతాయి. కానీ అలా జరగనప్పుడు వాళ్ళు తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఈ వ్యాధి పిల్లలనే కాదు, సమాజాన్నంతటినీ పట్టి పీడిస్తోంది. 'ఆత్మహత్య చేసుకోవడం తప్పు' అని ఏ పిల్లవాడు గ్రహించకపోయినా... సమాజమంతా మేలుకోవాల్సిన సమయం ఆసన్నమైనట్టే. పిల్లలు తమ జీవితానందాన్ని పొందాలి. కానీ వాళ్ళు బాల్యాన్ని కోల్పోతున్నారు. విజయం సాధించాలనే ఈ రోగం అతి భయంకరమైనది.

మీరు అనుకున్నవన్నీ జరిగినంత మాత్రాన సక్సెస్ అయినట్టు కాదు. విజయం మీతోనే ప్రారరంభమవుతుంది. అది ఒక పువ్వు లాంటిది. మొక్కకు నీరు పోస్తే... పువ్వు దానంతట అదే విరబూస్తుంది. చేత్తో బలవంతంగా లాగితే... ఏ పువ్వూ వికసించదు. మీరు ఎంత ప్రయత్నించినా అది జరగని పని. ఆ పుష్పాన్ని తనకుతానుగా వికసించనివ్వండి. నిజానికి విజయం మిమ్మల్ని ఎప్పుడో వరించింది. మీరు ఏనాడైతే తొలి శ్వాస తీసుకున్నారో.. ఆ రోజే మీరు విజయం సాధించారు.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
శనివారం.22.03.2025

# ప్లాస్టిక్ నిషేధానికి బొందల వాడ గ్రామపంచాయతీ వినూత్న ఆలోచన

నార్పల అనంతపురం :పలనాడు జ్యోతి: మండల పరిధిలోని బొందలవాడ గ్రామ పంచాయితీ పాలకవర్గం, కార్యదర్శి, సచివాలయ సిబ్బంది ప్లాస్టిక్ నిర్మూలనకు వినూత్నంగా ఆలోచించి జిల్లాలోని పలు పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు ఇంటి అవసరాల్లో భాగంగా వివిధ పనుల కోసం వినియోగించే సింగిల్ యూస్ కవర్లను సులువుగా సేకరించడానికి నార్పల మండలం బొందలవాడ గ్రామపంచాయతీ వినూత్నంగా ఆలోచన చేసింది. ప్రతి ఇంట్లో వాడే నూనె ప్యాకెట్లు, పాల కవర్లు, కిరాణా సామాగ్రి కవర్లు, షాంపులు, చిప్స్ కవర్లు లాంటివి ప్రతి కుటుంబం రోజుకు కనీసం 10 నుంచి 20 ప్లాస్టిక్ కవర్లు వాడుతుంటారు. వాడిన తర్వాత వాటిని రోడ్లలో వేయడం వలన పశువులు తినడం డ్రైనేజీ కాలువల్లో అడ్డుపడడం భూమిలో కలసి పోకపోవడం వలన చాలా అనర్థాలు ఉంటాయి. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాసులు ఆ గ్రామంలోని బడి పిల్లలకు టీచర్ల సహకారంతో అవగాహన కల్పించి, వారి ఇండ్లలో రోజువారిగా వాడే కవర్లను వాటర్ బాటిళ్లలో నింపి మూత పెట్టి పంచాయతీ వారి కి అందించాలని, అలా తెచ్చిన పిల్లలకి మంచి బహుమతులు ఇస్తామని చెప్పడంతో పిల్లలందరూ వారి ఇంట్లో వాడే ఏ చిన్న ప్లాస్టిక్ కవరును వదలకుండా బాటిళ్లలో నింపి తీసుకొచ్చి పంచాయతీ వారికి ఇవ్వడం జరిగింది. గ్రామ పరిశుభ్రత కు వినూత్నంగా ఆలోచించి కృషి చేస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులను సచివాలయ సిబ్బందిని సర్పంచ్




ఆలం శిరీష, టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకటనరసనాయుడు అభినందించారు. గ్రామ సర్పంచ్ ఆలం శిరీష, పంచాయతీ పాలకవర్గం, సచివాలయ సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో బొందలవాడ పంచాయతీని ప్లాస్టిక్ రహిత పంచాయితీగా చేసి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు.

# ఆలమూరు..కవులకు నెలవు





ఆలమూరు (కోనసీమ) : సాహితీ ప్రక్రియలు ఎన్ని ఉన్నా సమాజాన్ని చైతన్య పరచడంలో కవిత్వానిదే ప్రథమ స్థానం. 1999లో పారిస్లో జరిగిన యునెస్కో సదస్సులో మార్చి 21వ తేదీని ప్రపంచ కవితా దినోత్సవంగా నిర్వహించాలని తీర్మానించారు. ప్రపంచ వ్యాప్తంగా కవితా రచన, పఠనం, ప్రచురణని ప్రోత్సహించడం, జాతీయ, అంతర్జాతీయ కవిత్వాల ఉద్యమ స్ఫూర్తిని పదిలపరచడం దీని ముఖ్య ఉద్దేశాలు.

మడికి సింగనతో మొదలు

తెలుగు కవిత్వంలో తమదైన శైలిలో రచనలు చేసిన ఎందరో కవులకు పుట్టినిల్లుగా ఆలమూరు ఖ్యాతిగాంచింది. 14వ శతాబ్దానికి చెందిన మడికి సింగన మండలంలోని మడికి గ్రామానికి చెందిన కవి. ఈయన మొదట తొయ్యేరుని పాలించిన అనపోత భూపాలుడి దగ్గర మంత్రిగా పనిచేసి తరువాత ప్రస్తుత తెలంగాణాలో ఉన్న రామగిరి సంస్థానంలో ఆస్థాన కవిగా ఎన్నో గొప్ప రచనలు చేశారు. పద్మపురాణం, సకలనీతి సమ్మతము ఈయన ముఖ్య గ్రంథాలు.

దిక్సూచి పోతుకూచి

1927 జనవరి 27న ఆలమూరులో జన్మించిన పోతుకూచి సాంబశివరావు పేరు తెలియనివారు తెలుగు సాహితీలోకంలో ఉండరు. పద్య, వచన, గేయకవిత్వంలో తనదైన శైలిలో కవితలు రాసిన పోతుకూచి సాంబశివరావు తెలుగులో చుక్కలు అనే లఘుకవితా ప్రక్రియను సైతం సృష్టించారు. రాసి–సిరా, అనురాగం, పోతుకూచీయం, శిఖరాలు, అగ్నినాదాలు, చైతన్యకిరణాలు అనే కవితా సంకలనాలను వెలువరించారు. 2017లో ఈయన పరమపదించారు.

మేటి నారి పోలాప్రగడ రాజ్యలక్ష్మి

1938లో ఆలమూరు మండలం చింతలూరులో జన్మించిన ఈమె ఆలమూరు వాసి, ప్రముఖ రచయిత పోలాప్రగడ సత్యనారాయణమూర్తిని వివాహం చేసుకున్నాక తన సాహితీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. కథ, నవల, గేయాలతో పాటు కవిత్వంలోనూ తనదైన ప్రజ్ఞ ప్రదర్శించారు. 80వ పడిలో సైతం నేటి వర్ధ మాన రచయితలకు స్ఫూర్తి కలిగించే రచనలు చేస్తున్న ఈమె రచించిన కవితల పందిరి, సీతారామ సంకీర్తనలు కవితా సంకలనాలు ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాయి.

# విద్యార్థులు ఆధునిక టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి

తాడేపల్లి :పలనాడు జ్యోతి: ఆధునిక టెక్నాలజీ పరుగులు పెడుతున్న నేటి ప్రపంచంలో విద్యార్థులు సాంకేతికతను అందుపుచ్చుకుని భవిష్యత్ కు బంగారు బాట వేసుకోవాలని ప్రభుత్వ కమ్యూనికేషన్స్ డీఐజీ ఎన్ఎస్ జే లక్ష్మి విద్యార్థులకు సూచించారు. ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం కే ఈ ఎస్ కళాశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమ్యూనికేషన్స్ డీఐజీ లక్ష్మి హజరై మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి ఒకరు పరిశ్రమ ఏర్పాటు చేసి పదిమందికి ఉద్యోగవకాశం కల్పించాల న్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు గోల్ ఉండాలని అందుకు అనుగుణంగా ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. పెద్దలను, గురువులను గౌరవించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. అప్పుడే కళాశాలకు మంచి గుర్తింపు వస్తుందని ఆమె అన్నారు. డిప్లమో అయిన తర్వాత విద్యార్థులు సాధారణంగా బీటెక్ చదువుతుంటారని ,కానీ నేటి కాలానికి అనుగుణంగా డిప్లమో అయిన వెంటనే ఉద్యోగంలో స్థిరపడి ప్రైవేటుగా బీటెక్ చదువుకునే వెసులుబాటు కల్పించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు.

కృష్ణా ఇండస్ట్రియల్ మరియు అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ సొసైటీ సెక్రటరీ జీవీ.రామారావు మాట్లాడుతూ కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాల స్థాపించి దాదాపు 43 సంవత్సరాలు దాటిందని ఎగ్జిబిషన్ సొసైటీ కళాశాలను అభివృద్ధి చేసుకుంటూ వస్తుందని అన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించారని అన్నారు. కమ్యూనికేషన్ రంగంలో అభివృద్ధి సాధించాలని అన్నారు. అభివృద్ధిలోకి రావాలంటే చదువే ముఖ్యమని కృష్ణా ఇండస్ట్రియల్, అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ సొసైటీ మెంబర్ డాక్టర్ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి

తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాల జాయింట్ సెక్రటరీ పార్థసారథి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో




రాణించేలా అధ్యాపకులు తమ వంతు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ పరిశ్రమ స్థాపించి పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు కోరిక అని అన్నారు. ఏఐ టెక్నాలజీ అభివృద్ధి చెందుతోందని, విద్యార్థులు ఆధునిక టెక్నాలజీ వైపు అడుగులు వేయాలని చెప్పారు. కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని అన్నారు. కేఈఎస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం పెరగాలని, తమ కళాశాలలోని విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారని, అందుకు మేనేజ్ మెంట్ సహకారం కూడా ఎంతో ఉందని అని అన్నారు.కేఈఎస్ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్, గ్రూప్ డిష్కషన్స్, డిబెట్, పోస్టర్ ప్రజంటేషన్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, రన్నింగ్, షటిల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అదే విధంగా చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా కళాశాల వా ర్షికోత్సవంలో విద్యార్థులు క్లాసికల్ డాన్స్, గ్రూప్ సాంగ్స్ చూపరులను ఆకట్టుకున్నాయి.

# ఘనంగా జనసేన నేత శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

ఆలమూరు : మండల పరిధి 18 గ్రామాలలో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు పార్టీ శ్రేణులు వాడవాడలా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని చెముడులంకలో మాజీ ఎంపీటీసీ, జనసేన నేత నాగిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య అధ్యక్షతన శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం వేకువ జామున ఘనంగా నిర్వహించారు. ముందుగా బాణసంచా కాల్చి, బర్తడే కేక్ ను కట్ చేసి, వితరణ చేసి, వారంతా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఇటీవల పిఠాపురం నియోజకవర్గంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభ విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే జనసేన అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగా మన నియోజకవర్గ నేత శ్రీనివాస్ చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంక వరప్రసాదరావు, ఎంపిటిసి జాంపోలు నాగేశ్వరరావు, జనసేన నేతలు సలాది జయప్రకాష్ నారాయణ, నాగిరెడ్డి మహేష్, పడాల అమ్మిరాజు, కొత్తపల్లి నగేష్, తమ్మన ఏసు, అడబాల వీర్రాజు, పామర్తి పేర్రాజు, పేరపు చిన్న, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడిస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# హీరోయిన్ ని ఆకాశానికి ఎత్తేసిన శేష్!

అందమైన హీరోయిన్లు కనిపించేసరికి కొంత మంది హీరోలు మెలికలు తిరిగిపోవడం సహజమే. సహ నటులేన కాబట్టి ఆన్ సె ట్స్ లో వాళ్లతో ఉన్న ర్యాపో కారణంగా చనువుగానూ స్పందిస్తుంటారు. ఇంకా ఎక్కువ సినిమాలకు కలిసి పనిచేస్తే మంచి స్నేహితులు అయిపోతుంటారు. నాగార్జున.. బాలయ్య... చిరంజీవి లాంటి వారు హీరోయిన్ల అందాన్ని ఉద్దేశించి సరదాగా వ్యాఖ్యానిస్తుంటారు. అయితే ఈ తరం హీరోల్లో ఆ క్వాలిటీ చాలా రేర్ గా నే కనిపిస్తుంది. బన్నీ...రానా..చరణ్ లాంటి వారు మినహా చాలా మంది హీరోయిన్ల గురించి మాట్లాడటం రెండు ముక్కల్లో తేల్చేస్తారు. తాజాగా యంగ్ హీరో అడవి శేష మాత్రం సహనటి మీనాక్షి చౌదరి గురించి ఏకంగా స్టేజ్ పై చాలా సేపు మాట్లాడి ఫోకస్ అయ్యాడు. ఇద్దరు జంటగా హిట్ ది సెకెండ్ కేస్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారంలో భాగంగా శేష్...మీనాక్షి చౌదరిపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు హైలైట్ అవుతోంది. బాంబే అమ్మాయిలా హాయ్ నమస్కారం.. వన్ ..టూ .. త్రీ చెప్పేసి కార్వాన్ ఎ క్కేసి వెళ్లిపోతుందనుకున్నా. కానీ తను నమస్కారం చెప్పడంతో పాటు చాలా వరకూ చక్కగా తెలుగులో మాట్లాడింది. అందుకోసం భాష కొంచెం నేర్చుకుంది. టీజర్ రిలీజ్ కే ఇలా కష్టపడిదంటే సినిమా కోసం ఇంకెంత కష్టపడుతుందో చెప్పాల్సిన పనిలేదు' అన్నారు. శేషు ఇలా స్పందించడం కొత్తేం కాదు. గతంలో. శోభిత ధూళిపాళ విషయంలోనూ ఇలాగే స్పందించాడు. 'గుఢచారి' సినిమాతో శోభిత తెలుగు తెరకు పరిచయమైంది. అందులో హీరోగా శేషు అడవి నటించాడు. ఆ సినిమా ప్రచార కార్యక్రమాల్లోనూ శోభిత గురించి ఇలా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో స్పందించాడు. నిన్నటి సన్నివేశం నాటి సన్నివేశాన్ని గుర్తి చేసిందంటూ ఫిలిం సర్కిల్స్ లో చర్చకొచ్చింది. కొత్త హీరోయిన్లను ఇలా ప్రోత్సహించడం మంచిదే. వాళ్లకీ




ఒణుకు..బెణుకు ఉంటే తొలగిపోతుంది. ఫ్రీగా మూవ్ అవ్వగలరు. అసలే రాష్ట్రం కాని రాష్ట్రం..భాష రాని భాషతో నెట్టుకురావాలంటే ఈ మాత్రం సహకారం తప్పనిసరే. అలాగే మీనాక్షికి తెలుగు కొత్తేం కాదు అన్నది గ్రహించాలి సుమీ. 'ఇచట వాహనములు నిలుపురాదు' సినిమా చేసింది. అటుపై మాస్ రాజా రవితేజతో కలిసి 'ఖిలాడీ'లోనూ నటించింది.

# చిరు- కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి

సినిమా తారలు రాజకీయాల్లోకి రావడం సహజం. కానీ రాజకీయాల్లో నెగ్గడం అంత సులువైన విషయం కాదు. అలాంటి అనుభవాలు మెగాస్టార్ చిరంజీవి.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్... విశ్వనటుడు కమల్ హాసన్.. విజయ్ కాంత్ లాంటి ఎందరో స్టార్లు చవి చూశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ ఆరంగేట్రం గురించి ఆలోచించి బ్యాక్ స్టెప్ తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే చిరంజీవి తిరిగి 'ఖైదీ నంబర్ 150'తో టాలీవుడ్ లో కంబ్యాక్ అయిన తీరు సంచలనమైంది. ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన చిరు ఆ తర్వాత పార్టీని రూపు మాపి.. కాంగ్రెస్ లో చేరారు. తర్వాత కాలక్రమంలో ఇక రాజకీయాలతో సంబంధం లేకుండా ఇప్పుడు పూర్తిగా సినిమాలకే అంకితమయ్యారు. వరుసగా సినిమాల్లో నటిస్తూ బ్లాక్ బస్టర్లతో అభిమానులను అలరిస్తున్నారు. రాజకీయాల నుంచి సినిమాల్లోకి ఇది గ్రేట్ కంబ్యాక్ అని చెప్పాలి. ఇక విశ్వనటుడు కమల్ హాసన్ సైతం రాజకీయాల్లోకి వెళ్లి వెనక్కి వచ్చారు. ఆయన 'మక్కల్ నీది మయ్యమ్' అనే రాజకీయ పార్టీని స్థాపించినా తమిళనాడు ఎన్నికల్లో ఆశించిన విజయాన్ని దక్కించుకోలేదు. ప్రస్తుతం అతడు పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారిస్తున్నారు. మరోవైపు బిగ్ బాస్ రియాలిటీ షో హోస్ట్




చిరు కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి

గాను బుల్లితెర అభిమానులను అలరిస్తున్నారు. ఇక కొన్ని వరుస డిజాస్టర్ల తర్వాత 'విక్రమ్' సినిమాతో సంచలన విజయం అందుకుని అతడు కంబ్యాక్ అయిన తీరు ఆసక్తిని కలిగించింది. కమల్ ఇక సినిమాలు చేస్తారా లేదా? అని బెంగ పట్టుకున్న వేళ అభిమానులకు విక్రమ్ రూపంలో గొప్ప ఊరట లభించింది. కమల్ తనదైన విలక్షణమైన ఆహార్యంతో మరోసారి దుమ్ము దులిపాడు.




# ఇలా కూడా మెంటల్ ఎక్కించేస్తున్న బ్యూటీ..!




ఆల్రెడీ కోలీవుడ్ లో సినిమాలతో పాటుగా వివాదాల్లో కూడా నిలిచిన అందాల భామ నివేదా పేతురాజ్ తెలుగులో వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చ్జేసిన మెంటల్ మదిలో సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా హిట్ అవడం వల్ల ఆ డైరక్టర్ తీసిన బ్రోచేవారెవరురా సినిమాలో కూడా ఆమెని రిపీట్ చేశాడు. ఇక అప్పటినుంచి తెలుగులో వరుస సినిమాలు చేస్తూ వస్తుంది నివేదా పేతురాజ్. తెలుగుతో పాటుగా తమిళ సినిమాల్లో కూడా దూసుకెళ్తున్న నివేదా పేతురాజ్ కేవలం సినిమాలే కాదు సోషల్ మీడియా ఫోటోస్ తో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది.అంతేకాదు అమ్మడికి రేసింగ్ అంటే చాలా ఇష్టం. అందులో కూడా ఆమె నైపుణ్యత సాధించాలని చూస్తుంది. అప్పుడప్పుడు రేస్ క్లబ్ లో కార్ రేస్ చేస్తున్న వీడియోలని షేర్ చేస్తుంది నివేదా పేతురాజ్. అయితే రేసర్ గా ఉండాలంటే ఫిట్ నెస్ కంపల్సరీ అందుకే అమ్మడు సినిమాలు లేని టైం లో ఎక్కువ శాతం జిమ్ లోనే గడిపేస్తుంది. లేటెస్ట్ గా జిమ్ చేస్తున్న వీడియోని షేర్ చేసింది నివేదా పేతురాజ్. పర్ఫెక్ట్ బాడీ షేప్ కోసం నివేదా పేతురాజ్ బాగానే కష్టపడుతుందని చెప్పొచ్చు. నివేదా చేస్తున్న ఈ జిమ్ వర్క్ అవుట్స్ వీడియో తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)